


నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

సోమవారం 16-10-2023 పేజీలు 12

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం విజయనగరం శ్రీకాకుళం


### సిరిమాను తరలింపు..
## పోటెత్తిన భక్తజనం!
### అమ్మ సంబరానికి పకడ్బందీ ఏర్పాట్లు : డిప్యూటీ స్పీకర్ కోలగట్ల



**విజయనగరం బ్యూరో, అక్టోబర్ 15, మేజర్ న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవానికి ఏర్పాట్లు జోరందుకున్నాయి. అంబరాన్ని తాకే సిరిమాను సంబరానికి కావాల్సిన చింత చెట్టును, నెల్లిమర్ల మండలం జరజాపుపేట (మిగతా 2వ పేజీలో)

### వ్యాపారం వైసీపీతో..
# రాజకీయం టీడీపీతో!
### ఇదీ కార్పొరేటర్ 'లేళ్ల' తీరు-గాజువాకలో గరంగరం

**పి.ఎ.రావు**
**(సూర్య బ్యూరో-విశాఖపట్నం)**

జీవీఎంసీ 86వ వార్డు కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు తీరే వేరు. ఇప్పుడీయన రాజకీయం గాజువాక పరిధిలో గరంగరంగా ఉంది. టీడీపీలో ఉంటూ, ఆ పార్టీ తరఫున రాజకీయాలు చేస్తూ కార్పొరేటర్ అయిన లేళ్ల కోటేశ్వరరావు వైసీపీకి స్నేహ హస్త అందించారు. ఎందుకంటే ఆయన వ్యాపారాలపై దెబ్బ పడకుండా ఉండేందుకు. తన రాజకీయాలపై అధికార పక్షం ఒత్తిడి లేకుండా ఉండేందుకు.. కొడుకు వాణిజ్యాలకు ఇబ్బందులు రాకుండా ఉండేందుకు.. పాత కేసుల్ని తిరగతోడకుండా ఉండేందుకు కూడా అని చెప్పవచ్చు. ఇప్పుడి దంతా ఎందుకు చెప్పాల్సి వస్తోందంటే.. ఆయన వ్యాపారం వైసీపీతో.. ఆయన రాజకీయం టీడీపీతో అన్నట్టుంది పరిస్థితి. ఆయనకు ఇప్పుడు రాజకీయ గురువు కూడా వైసీపీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డే అంటున్నారు. లేళ్ల కోటేశ్వరరావు దందాను ప్రోత్సహిస్తున్నది కూడా నాగిరెడ్డేనంట.

**రెండు పడవలపై కాళ్లు**

లేళ్ల కోటేశ్వరరావు ప్రస్తుతం రెండు పడవలపై కాళ్లు పెడుతున్నారు. అందితే జుట్టు లేకపోతే కాళ్లన్నట్టు.. అవకాశం వస్తే వైసీపీలో.. లేకపోతే టీడీపీలో రాజకీయం చేస్తూ ఆయన జోడు పదవుల్నీ అనుభవిస్తున్నాడని గాజువాకలో ఎవరిని అడిగినా

### రాజకీయ పార్టీల ప్రతినిధులు
## సందేహాల్ని నివృత్తి చేసుకోవాలి
### ఈవీఎం గోదాముల్ని తనిఖీ చేసిన శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, ఎస్పీ రాధిక



**శ్రీకాకుళం, అక్టోబర్ 15, మేజర్ న్యూస్:** ఈవీఎం గోదాముల్ని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, సూపరింటెండెంట్ జి.ఆర్.రాధిక సంయుక్తంగా ఆదివారం (మిగతా 2వ పేజీలో)

### చంద్రబాబుకు ఏం జరిగినా..
## జగన్‌దే బాధ్యత!
### విశాఖలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**విశాఖపట్నం, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్ :** మాజీ సీఎం చంద్రబాబుకు జైల్లో ఏం జరిగినా జగనే బాధ్యడని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. విశాఖ పార్టీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ నిరంతరం ప్రజల సమక్షంలో వున్న వ్యక్తిని అర్ధరాత్రి అరెస్ట్ చేసి, 37 రోజులైందన్నారు. అయితే ఆ స్కిల్ కేసులో ఒక్క రూపాయి అవినీతి (మిగతా 2వ పేజీలో)

### కనుల పండువగా కోట దుర్గమ్మ
## నిజరూప దర్శనం

**పాలకొండ, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** పాలకొండ ఇలవేల్పు ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ కోటదుర్గ అమ్మవారి శరన్నవరాత్రుల సందర్భంగా మొదటి రోజు (మిగతా 2వ పేజీలో)



## నేటి నుంచి ఇన్ఫోసిస్ కార్యకలాపాలు
### విశాఖ కార్యాలయాన్ని ప్రారంభించనున్న సీఎం జగన్
### -ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు ఆదిమూలపు సురేష్, అమర్‌నాథ్

**విశాఖపట్నం, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్ :** ఐటీ దిగ్గజ సంస్థ ఇన్ఫోసిస్ విశాఖలో తన కార్యకలాపాలను ప్రారంభించే సమయం ఆసన్నమైంది. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చొరవతో తమ శాఖను విశాఖలో స్థాపించేందుకు కొద్ది నెలల కిందటే ఇన్ఫోసిస్ యాజమాన్యం అంగీకారాన్ని తెలియజేసింది. ఐటీ సెర్ఫ్‌లోని హిల్ నెంబర్-2 మీద ఏర్పాటుచేసిన కార్యాలయానికి హంగులు దిద్ది, ఇందులో పనిచేసే ఉద్యోగులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు యాజమాన్యం చక్కని చర్యలు తీసుకుంది. సుమారు 1000 మంది ఉద్యోగులతో ఇన్ఫోసిస్ తన కార్యకలాపాలను ప్రారంభించింది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈనెల 16వ తేదీన ఇన్ఫోసిస్ కార్యాలయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించనున్నారు.



ఇన్ఫోసిస్ రాకతో మిగిలిన ఐటీ కంపెనీలు విశాఖపట్నం వైపు దృష్టి సారించే అవకాశం ఉందని చెప్పక తప్పదు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆదివారం ఇన్ఫోసిస్ కార్యాలయానికి వెళ్లి అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి (మిగతా 2వ పేజీలో)

## కబ్జాల్ని ప్రోత్సహిస్తున్న ఉక్కు భూ సేకరణ అధికారులు
### -సర్వేయర్ మాయాజాలంతో లబోదిబోమంటున్న బాధితులు
### -గాజువాక ప్రైవేట్ రెస్టారెంట్‌లో రహస్య భేటీ
### -ఆర్.కార్డు మార్పిడిలో లక్షలు దోచుకుంటున్న సిబ్బంది

**గాజువాక, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్ :** భూ సేకరణ అధికారులు బ్రోకర్లతో కలిసి ఆర్. కార్డు దారులకు ఇవ్వాల్సిన స్థలాల్ని ఆన్‌లైన్‌లో చూపించకుండా డౌట్ ఫుల్ పేరుతో లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారని ఆరోపణ బహిరంగనే వినిపిస్తున్నాయి. ఈ ఆర్.కార్డు బదిలీ, ఉక్కు భూములు కోసం గతంలో పనిచేసిన ఆర్ఐ, సర్వేయర్, పెదగంట్యాడ, నెల్లిముక్కు, వడ్లపూడి ,అగనంపూడి, గంగవరం ప్రాంతాల్లో ఉన్న బ్రోకర్ల పంపిన ఆధార్ కార్డులను మార్పిడి చేసి లక్షలాది రూపాయలు దోచుకుని అసలు ఆర్ కార్డు దారులైన వారికి భూములను చూపించకుండా డౌట్ ఫుల్ ఉన్నాయని చెబుతూ భూసేకరణ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిప్పేవారు. అదే బాటను ప్రస్తుత ఆర్



ఐ, సర్వేయర్ కూడా ఉన్నతాధికారులతో కలిసి చేస్తున్నారని బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి. అగనంపూడి, వడ్లపూడి ప్రాంతానికి చెందిన కొందరు వ్యక్తులు తమ కారులోనూ, గాజువాకలో ఓ ప్రైవేట్ రెస్టారెంట్లో రహస్య బేటీలను నిర్వహిస్తూ వారికి కావలసిన అర్ కార్డులను స్థలాలను మార్పిడి (మిగతా 2వ పేజీలో)

## సిరిమాను తరలింపు

(మొదటి పేజీ తరువాయి)

తుమ్మి అప్పారావు కల్లం నుంచి ఆలయ పూజారి ఇంటివద్దకు తరలించే కార్యక్రమం ఆదివారం జరిగింది. దీనిలో భాగంగా సిరిమాను చెట్టుకు ముందుగా సంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు ప్రజా ప్రతినిధులు , నేతలు చెట్టు నరికే ప్రక్రియను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి భక్త జనం పోటెత్తింది. జై పైడిమాంబ నినాదాలతో ఈ ప్రాంతం మారుమ్రోగింది. ఈ సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్ర శేఖర్ , నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామి నాయుడు, మాజీ ఎంపి బొత్స ఝాన్సీలక్ష్మి, నెల్లిమర్ల మున్సిపల్ ఉపాధ్యక్షులు సముద్రపు రామారావు, ఆలయ ఈవో సుధారాణి, ప్రధాన పూజారి బంటుపల్లి వెంకట్రావు, ఆలయ కమిటీ సభ్యులు, పలువురు నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

**అమ్మ సంబారానికి విస్తృత ఏర్పాట్లు : కోలగట్ల**

ఉత్తరాంధ్ర ఇలవేలుపు పైడితల్లి అమ్మవారి సిరిమాను సంబరానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి చెప్పారు. మంత్రి బొత్స సత్యనారాయణ ఆదేశాలకు అనుగుణంగా, పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. భక్తులంతా అమ్మవారిని దర్శించుకునే విధంగా క్యు లైన్లు ఏర్పాటు చేశామని, వీఐపి పాసులు రద్దు చేశామని తెలిపారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**పైడిమాంబ ఆశీస్సులు అందరికీ ఉండాలి :**
**జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు**

శ్రీ పైడితల్లి అమ్మవారి ఆశీస్సులు జిల్లా ప్రజలందరికీ ఉండాలని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆకాంక్షించారు. అమ్మవారి పండుగకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచే కాకుండా, ఒడిషా, ఛత్తీస్ ఘడ్ తదితర రాష్ట్రాలనుంచి కూడా వేలాది మంది భక్తులు తరలి వస్తారని, అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు

## రాజకీయ పార్టీల ప్రతినిధులు
## సందేహాలు నివృత్తి చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

తనిఖీ చేసారు.సోమవారం నుంచి సుమారు 20 రోజుల పాటు ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు ఇ.వి.ఎమ్ ల మొదటి దశ తనిఖీలను బెంగుళూరు బి.ఇ.ఎల్ ఇంజినీర్లు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, పోలీస్ సూపరింటెండెంట్ ఆదివారం పరిశీలించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు తనిఖీలను చేయనున్నారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఉన్న సందేహాలు, అపోహలను నివృత్తి చేసేందుకు మొదటి దశ ఇ వి ఎమ్ ల తనిఖీలకు ప్రతి రోజు హాజరు కావాలని ఇప్పటికే సమాచారం అందించారు. ఇ వి ఎమ్ గోదాముల వద్ద భద్రతను, వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లను నిశితంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు మొదట విడతలో వివి పాట్స్ 7080, కంట్రోల్ యూనిట్స్ 5831, బ్యాలెట్ యూనిట్స్ 7523 చేరుకున్నాయని ఇవిఎమ్ ల తనిఖీలు నిర్వహణ సమయంలో మొబైల్ ఫోన్లు లోపలికి అనుమతించడం జరగదని, ఏర్పాటు చేసిన కౌంటర్లలో విధిగా డిపాజిట్ చేయాలని చెప్పారు. డిజిటల్ చేతి గడియారం, ఎయిర్ పాడ్స్ అనుమతించరని ఆయన వెల్లడించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరై ఎటువంటి సందేహాలు ఉన్నా నిపుణుల వద్ద నివృత్తి చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎం గణపతి రావు, సుపరింటె ప్రకాష్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## నిజరూప దర్శనం

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం అమ్మవారి నిజరూప దర్శనం కనుల పండుగ గా జరిగింది. కోట దుర్గమ్మ ఆలయ ప్రధాన అర్చకులు దార్లపూడి లక్ష్మీప్రసాద్ శర్మ ఉదయం నుండి పూజలు నిర్వహించి ఉదయం 8 గంటల నుండి అమ్మవారి నిజరూప దర్శనం కి భక్తులకు అనుమతించారు శ్రీ కోట దుర్గ అమ్మవారిని శాసనసభాపతి తమ్మినేని సీతారాం , వాణి సీతారాం ,శాసనసభ్యులు విశ్వాసరాయి కళావతి , ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ప్రభుత్వ విప్ పాలవలస విక్రాంత్ , పాలకొండ జడ్పిటిసి పాలవలస గౌరీ పార్వతి , రేగిడి ఆమదాలవలస జడ్పిటిసి పాలవలస ఇందుమతి తోపాటు ప్రముఖులు దర్శించుకున్నారు.శ్రీ కోటదుర్గమ్మ తల్లి నిజరూపం సందర్భంగా... అమ్మవారు దర్శనంకు వచ్చే భక్తులకు పాలకొండ కళింగ వైశ్య యువత ఆధ్వర్యంలో చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. శ్రీశ్రీశ్రీ కోటదుర్గ అమ్మవారి శరన్నవరాత్రులు సందర్భంగా అన్న సమారాధారణ కార్యక్రమంనకు దాతలు పాలవలస రాజశేఖరం పాలవలస ఇందుమతి దంపతులు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కార్యనిర్వహణ అధికారి బి మురళీకృష్ణ పర్యవేక్షించారు అలాగే డిఎస్పి జీవీ కృష్ణారావు ఆధ్వర్యంలో సిఐ మురళీధర్ పాలకొండ ఎస్సై శివప్రసాద్ పర్యవేక్షణలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

# జగన్‌దే బాధ్యత!

(మొదటి పేజీ తరువాయి)

చేశారని ప్రభుత్వ పెద్దలు నిరూపించలేకపోయారన్నారు. ఈ అరెస్ట్ వెనుక పెద్ద కుట్ర దాగి వుందని చెప్పారు. ఆఖరికి ప్రాణహాని కూడా వుందనే అనుమానాలు బలపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ అరెస్టును ఖండిస్తున్నారని, చంద్రబాబును అరెస్ట్ చేసి మొత్తం దేశాన్నే చీకట్లోకి నెట్టారని విమర్శించారు. జైల్లో పెట్టి 37 రోజులైనా ఒక్క ఆధారం కూడా చూపలేకపోయారని దుయ్యబట్టారు. అయితే చంద్రబాబునాయుడు ఆరోగ్యం చాలా ప్రమాదకరంగా వుందని ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు ఆరోగ్యం బాగానే వుందని డాక్టర్లు చెప్పకుండా సజ్జల ఎలా చెపుతారని ప్రశ్నించారు. నా తండ్రి మెడికల్ రిపోర్ట్ ఇవ్వండని లోకేష్ డీఐజీకి విన్నవించుకుంటున్నా ఇవ్వడం లేదని, చంద్రబాబుకు ఏ హాని జరిగినా పూర్తి బాధ్యుడు జగనేనన్నారు. ఈ దుర్మార్గ ప్రభుత్వాన్ని సాగనంపే సమయం దగ్గరలోనే వుందని, జైల్లో చంద్రబాబుకు మెరుగైన వైద్యం అందించేందుకు ఎయిమ్స్‌కు తరలించాలని డిమాండ్ చేశారు. సోమవారం విశాఖకు సీఎం వస్తున్నారని అందుకు ఇప్పటి నుంచే తమను అరెస్టు చేసేందుకు పోలీసులు తీవ్రంగా యత్నిస్తున్నారని ఆరోపించారు. వినతి పత్రం ఇస్తామంటే కూడా పోలీసులు హౌస్ అరెస్ట్ చేస్తారంటున్నారని , పరదాల మాటున సీఎమ్ వస్తున్నారని విమర్శించారు. సోమవారం ఉదయం నుంచి తమను హౌస్ అరెస్టులు చేస్తారని అందుకు అప్పుడే ఫోన్లు వస్తున్నాయని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పల్లా శ్రీనివాస్, బండారు తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాల్ని ప్రోత్సహిస్తున్న ఉక్కు భూ సేకరణ అధికారులు

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారు.ఉక్కు నిర్వాసిత కాలనిల్లో కాళీ స్థలం కనిపిస్తే కబ్జా చేస్తున్న ఆనందంకి అండగ ఉంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దువ్వాడ, వడ్లపూడి, అగనంపూడి, పెదగంట్యాడ నిర్వాసిత కాలనిలో 3 కాళీ స్థలాలు కి నకిలీ పత్రాలు సృష్టించి అసలైన నిర్వాసితులను బెదిరిస్తూ ఆనందం గా వ్యాపారం సాగిస్తున్నారు. ఈ కబ్జాలు కి ఉక్కు భూ సేకరణ కార్యాలయం ప్రధాన అధికారి సహకరించటం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ పలుకుబడి ఉండటం విశాఖ పట్నం ఎంపీ, స్థానిక ఎమ్మెల్యే పేర్లు తో అధికారుల్ని బెదిరించటం తో కబ్జాలు సులువుగా సాగించేస్తున్నారు. జీవీఎంసీ జోనల్ కమిషనర్ సైతం ఆయన సామాజికవర్గానికి చెందిన వారు కావటం తో ఎటువంటి కబ్జా అయినా ఆనందం గా అయిపోతుంది. ఒక వైపు ఉద్యోగాలు ఇప్పించే వ్యాపారం మరొక వైపు కబ్జాలు తో ఆనందంగా వ్యాపారం సాగుతుంది. సదురు వ్యక్తి చేష్టలకి అధికార పార్టీ నాయకులు విసుగు చెందుతున్నారు. కబ్జాలుకి ఎంపీ పేరు వాడుకోవటం తో అధికారులు సైతం మిన్నకుంటున్నారు. వడ్లపూడి ప్రాంతంలోని స్టీల్ ప్లాంట్ భూమిని ఆక్రమించుకొని రోడ్డు వేయించుకున్నారంటే స్టీల్ ప్లాంట్ భూసేకరణ అధికారులు , గాజువాక జీవీఎంసీ కార్యాలయం అధికారుల పాత్ర ఎంత ఉన్నదని ఇట్టే అర్థమవుతుంది. స్టీల్ ప్లాంట్ భూములు ఖాళీగా కనిపిస్తే నకిలీ డాకుమెంట్స్ పుట్టించి కబ్జాలను బ్రోకర్లు, ఇతగాడు చేస్తున్నారు. అగనంపూడి, కొండయ్య వలస, పినమడక ప్రాంతంలో స్టీల్ ప్లాంట్ భూములను కబ్జా చేస్తూ మూడంతస్తుల భవనం నిర్మిస్తున్నప్పటికీ ఆనాటి ఆర్ఐ అదంతా సక్రమంగానే ఉందని సర్టిఫికెట్ ఇవ్వడంతో, సాక్షాత్తు భూసేకరణ ఉన్నతాధికారి సర్వేయర్ తో కలిసి వెళ్లి బాధితులు చూపించుకున్నప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకుండా సాక్షాత్తు సర్వేయరే ఆ స్థలం స్టీల్ ప్లాంట్ కు సంబంధించిన వారి దగ్గర పట్టా ఉన్నదని చెప్పడం భూసేకరణ అధికారులకు ఎంత మొత్తం భారీగా అందుతుందో అర్థం అవుతుంది. భూ సేకరణ అధికారులకు అసలు ఆర్ కార్డు దారులైన వారికి మొండి చేయి చూపిస్తూ కబ్జాదారులను ప్రోత్సహిస్తున్న భూసేకరణ అధికారుల పై జిల్లా కలెక్టర్, ఆర్డీవో తక్షణమే చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. గతంలో పనిచేసిన ఆర్ఐ లక్షలాది రూపాయలు దోచేసారని సాక్ష్యాలతో ఋజువులు చూపించినప్పటికీ అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా సామాన్య బదిలీ చేయడంపై పలువురు మండిపడుతున్నారు.అతని స్థానంలో వచ్చిన అధికారులు కూడా అదే బాటలో నడవడంపై ప్రజలు మరింత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా భూసేకరణ అధికారులు తక్షణమే స్పందించి భూకబ్జాలకు పాల్పడుతున్న, నకిలీ పత్రాలను సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకునే విధంగా మరింత లోతుగా విచారణ జరిపించి, వారిపై నిఘా పెడితే మరిన్ని నిజాలు బయటికు వెలుగులోకి వస్తాయని స్థానికులు ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు. స్టీల్ ప్లాంట్ భూసేకరణ అధికారులు కబ్జాదారులకు చరమగీతం పాడుతూ, అసలు ఆర్ కార్డుదారులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

# వ్యాపారం వైసీపీతో..

(మొదటి పేజీ తరువాయి)

చెబుతారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు జైలుకు వెళ్లిన నాటి నుంచి టీడీపీ నేతలు చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లోనూ లేళ్ల నేరుగా పాల్గొంటున్నారు. అంతేనా చంద్ర బాబు క్షేమంగా తిరిగి రావాలంటూ పూజలు చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ చంద్రబాబే సీఎం అవుతారంటూ ఆయన తన సన్నిహితుల వద్ద చెబుతుంటారు. మరి వైసీపీతో చేతులు కలిపిన ఆయన టీడీపీకి ఎందుకు సపోర్ట్ చేస్తున్నారో ఆయనకే తెలియాలి. ఇటీవల గాజువాక పరిధిలో 100అడుగుల రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టగా ఆహటంగానే లేళ్ల కోటేశ్వరరావు వైసీపీ నేతలతో అంటకాగారు. పెద్దలతో ఫొటోలు దిగారు. అయితే అందుకు సంబంధించిన మీటింగ్ మాత్రం టీడీపీ నేతలు చేపట్టిన చంద్రబాబు నిరసన దీక్షా శిబిరంలోనే పెట్టించడం కొసమెరుపు. అదే సమయంలో రెండు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉన్నా తన రాజకీయ ప్రత్యర్థి, 86వ వార్డు వైసీపీ ఇన్‌చార్జి దామా సుబ్బారావు అప్పటికప్పుడు రద్దు చేసుకున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. లేళ్ల కోటేశ్వరరావు అక్రమ వ్యాపారానికి ఎమ్మెల్యే నాగిరెడ్డి పరోక్ష సహకారం అందిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. గాజువాక పరిధిలో ముఖ్యంగా 86వ వార్డులో ఎలాంటి అక్రమ నిర్మాణమైనా లేళ్ల కోటేశ్వరరావుకు ముడుపులు చెల్లిస్తే ఇట్టే కొనసాగిపోతుందని చెబుతుంటారు. ఇదంతా తెలిసినా అటు టీడీపీ పెద్దలు గానీ, ఇటు వైసీపీ పెద్దలు గానీ పట్టించుకోవడం లేదంటే లేళ్ల కోటేశ్వరరావు ఘనత ప్రత్యేకంగా చెప్పుకోనక్కర్లేదు. అధికార వైసీపీ నేతలు కూడా ప్రతిపక్షం నుంచి వచ్చిన లేళ్ల కోటేశ్వరరావును ప్రోత్సహిస్తున్నారంటే పరిస్థితి ఏపాటిదో ఊహించుకోవచ్చు.

## నేటి నుంచి ఇన్ఫోసిస్ కార్యకలాపాలు

(మొదటి పేజీ తరువాయి)

జగన్మోహన్ రెడ్డి ఇన్ఫోసిస్ ఉద్యోగులతో ముచ్చటించనున్నారు. ఈ కార్యక్రమం సాగే విధానాన్ని మంత్రి అమర్నాథ్ ఇన్ఫోసిస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే బోర్డు రూంలో జగన్మోహన్ రెడ్డి ఇన్ఫోసిస్ అధికారులతో భేటీ కానున్న నేపథ్యంలో అక్కడ ఏర్పాట్లు కూడా అమర్నాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ విశాఖలో బీచ్ ఐటి డెస్టినీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో ఇన్ఫోసిస్ వంటి ఐటీ దిగ్గజ సంస్థ విశాఖపట్నం రావడం వలన, మరిన్ని ఐటి పరిశ్రమలు విశాఖకు వచ్చే అవకాశం ఉందని ఆయన చెప్పారు. ఐటి ఉత్పత్తులలో విశాఖలో సముచిత స్థానంలో నిలిపేందుకు జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని అమర్నాథ్ వివరించారు.ఇది ఇలా ఉండగా బీచ్ క్లీనింగ్ కోసం ప్రత్యేకించి కొనుగోలు చేసిన ట్రాక్టర్లను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రేపు ఆవిష్కరించనున్నారు. వీటిని మంత్రులు గుడివాడ అమర్నాథ్, ఆదిమూలపు సురేష్ ఆదివారం పరిశీలించారు.ఈ ట్రాక్టర్ల పనితీరు, ప్రయోజనాల గురించి జీవీఎంసీ కమిషనర్ మంత్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ హరి వెంకట కుమారి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా దుర్గాదేవి శరన్నవరాత్రులు ప్రారంభం

**పలుగ్రామాల్లో ప్రతిష్టించిన అమ్మవారి విగ్రహాలు**



**గరుగుబిల్లి, అక్టోబర్ 15 మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని ఆయాగ్రామాల్లోశ్రీదుర్గాదేవి శరన్నవరాత్రిఉత్సవాలు ఘనంగాప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా విగ్నేశ్వర పూజ మండపారాధన తదితర పూజ కార్యక్రమాలునిర్వహించిన అనంతరం అమ్మవారి విగ్రహాలనుప్రతిష్టించారు. మండలపరిధిలోనిగరుగుబిల్లి,పెద్దూరు,చినగుడబ,పెదగుడబ,రావుపల్లి,రావి వలస,నాగూరు, కొత్తూరు,శివ్వాం,తదితర గ్రామాల్లోదుర్గాదేవిశరన్నవరాత్రి ఉత్సవాలుఘనంగాప్రారంభమయ్యాయి.దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభ సందర్భంగాభక్తులు అధిక సంఖ్యలోపాల్గొనిప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గాదేవిశరన్నవరాత్రి ఉత్సవాలుసందర్భంగాపలు గ్రామాల్లో భక్తులుభవాని మాలలువేశారు

# అనుమతులు కొంత తవ్వేది కొండంత

పాయకరావుపేట, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్: పాయకరావుపేటలో నూతనంగా నిర్మిస్తున్న మెయిన్ రోడ్డుకు అటు ఇటు గ్రావెల్ కప్పడం కొరకు వివిఎంఆర్డిఏ అధికారులు తహసిల్దార్ నుంచి గ్రావెల్ కు అనుమతులు తెచ్చుకున్నారు. గ్రావెల్ తరలింపు కొరకు ఒక జెసిబి, 7 ట్రాక్టర్లకు తహసిల్దార్ అనుమతిని ఇచ్చారు. తహసిల్దార్ ఇచ్చిన అనుమతులతో గత ఐదురోజులుగా పి.ఎల్ పురం గ్రామంలో గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్నారు. అయితే మెయిన్ రోడ్డుకు గ్రావెల్ తోలే నెపంతో కొంతమంది అక్రమదారులు గ్రావెల్ బయటకు తరలించి కాసులు మూట కట్టుకుంటున్నారు.రెండు మూడు ట్రాక్టర్లు మెయిన్ రోడ్డుకు గ్రావెల్ తరలిస్తున్నట్లు చూపిస్తూ మిగిలిన గ్రావెల్ ట్రాక్టర్లను చుట్టుపక్కన పునాదులు నింపటానికి కాంట్రాక్టు ఒప్పుకొని బయటకు పంపిస్తున్నారు. తవ్వకాలు జరుగుతున్న చోట గ్రావెల్ మెయిన్ రోడ్డుకు తరలించకుండా బయటకు ఎందుకు తరలిస్తున్నారని జెసిబి ఓనర్ను విలేకరులు ప్రశ్నించగా పొంతన లేని సమాధానం చెబుతూ వివిఎంఆర్డిఏ వారు తహసిల్దార్ నుంచి తీసుకున్న అనుమతి పత్రం జిరాక్స్ కాపీను చూపించాడు. ఇంత జరుగుతున్న అటు అధికారులు కానీ ఇటు పోలీసు యంత్రాంగం కానీ కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవు. గ్రావెల్ అనుమతి పొందిన వివిఎంఆర్డిఏ వారి పర్యవేక్షణ లోపించడంతో ఇదే అదునుగా భావించి అక్రమదారులు సులువుగా గ్రావెల్‌ను దారి మళ్లిస్తూ సొమ్ము



చేసుకుంటున్నారు. రెండు కిలోమీటర్ల మేరా ఉన్న మెయిన్ రోడ్డుకు అటు ఇటు గ్రావెల్ నింపటానికి అనుమతి పొందిన 7 ట్రాక్టర్లు రెండు మూడు రోజులు పనిచేస్తే సరిపోతుంది. కానీ గ్రావెల్ అక్రమదారులు మరిన్ని రోజులు అనుమతిని వాడుకునే ఉద్దేశంతో గ్రావెల్ ను బయటకు తరలించే నెపంతో కావాలనే మెయిన్ రోడ్డుకు కొంచెం కొంచెంగా గ్రావెల్ తరలిస్తూ పనిని జాప్యం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి గ్రావెల్ అక్రమ తరలింపుకు అడ్డుకట్టు వేసి ప్రభుత్వ ఆదాయాన్ని రక్షించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## భవానీ మాత దీక్ష చేపట్టిన ముత్యాల వెంకటేశ్వరావు (ఎంవిఆర్) స్థానిక కళ్యాణ గిరి దుర్గమ్మ సన్నిధిలో మాల ధారణ



అనకాపల్లి రూరల్, అక్టోబర్ 15, మేజర్ న్యూస్: భక్తుల పాలిట కల్పతరువుగా, కొలిచిన వారికి కొంగు బంగారమై ఉంటునటువంటి అమ్మల గన్న అమ్మ, కళ్యాణ గిరి కనక దుర్గమ్మ అని ప్రముఖ వ్యాపారవేత్త, ఆధ్యాత్మికుడు ముత్యాల వెంకటేశ్వరావు పేర్కొన్నారు. ఆదివారం తన యువసేన సభ్యులతో కలిసి మండలంలోని సత్యనారాయణపురం పరిధి కి చెందిన కళ్యాణ గిరి పై వేంచేసిన దుర్గమ్మ సన్నిధిలో 108 రోజుల భవాని మాల ధారణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ భవానీ దీక్షా వ్రతాన్ని అనుసరించే భక్తులు చల్లటి నీటితో స్నానం చేయాలన్నారు. పండ్లు, కాయలతో కూడిన శాఖాహారం మాత్రమే తింటూ 9 రోజుల పాటు భవానీ మాత పూజాది కార్యక్రమాలలో పాల్గొంటూ ఉండాలని అన్నారు. ఈ దీక్షా కాలంలో అహం, చెడు ఆలోచనలను విస్మరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు, భవానీ మాత భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా

# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

### ఎమ్మెల్యే కన్నబాబు రాజు

మునగపాక, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ :జగనన్న ఆరోగ్య సురక్ష 11వ రోజు కార్యక్రమంలో భాగంగా ఉమ్మలాడ సచివాలయంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు యు వి రమణ మూర్తి రాజు ప్రారంభించారు. అనంతరం రోగుల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం కోసం తగు చర్యలు తీసుకోవాలని డాక్టర్లకు సూచించారు. విచ్చేసినటువంటి రోగుల్లో మెరుగైన వైద్యం కోసం ఎవరికైనా అవసరం అయితే వారిని తగు ఆసుపత్రులకు సిఫార్సు చేసి ఆ వివరాలను తనకు తెలియజేయమని ఎమ్మెల్యే కన్నబాబు రాజు డాక్టర్లకు సూచించారు. 400 మందికి పైగా రోగులను పరీక్షించి 15 మంది ఉన్నత ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ కింద రెఫర్ చేశారు స్థానిక వైద్యులు ప్రవల్లిక వినోద్ కుమార్ తో పాటు స్పెషలిస్ట్ డాక్టర్లు రాహుల్ ఉషా ప్రమోద్ లు సి హెచ్ ఓ దేవకాంత సూపర్వైజర్లు బిఎస్ఎన్ఎల్ లక్ష్మి మహేష్ ఎన్ ఆర్ హెచ్ ఎం జగదీష్ పర్యవేక్షణలో వైద్య సేవలు అందించారు ఈ కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గ నాయకులు సుకుమార్ వర్మ, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జడ్పిటిసి పెంటకోట సోమ సత్యనారాయణ, సర్పంచ్ సూరిశెట్టి గంగమ్మ ఎంపీటీసీ మొల్లేటి కృష్ణవేణి నారాయణరావు, మండల వైఎస్ఆర్పి అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, జెసిఎస్ కన్వీనర్ పొలిమేర పూర్ణచంద్ర గణేశ్వరరావు, ఎలమంచిలి మార్కెట్ కమిటీ చైర్మన్ పిల్లి అప్పారావు, మండల యువజన విభాగం అధ్యక్షులు మొల్లేటి వినోద్, యస్ సి సెల్ అధ్యక్షులు మందా రాము, బీసీ సెల్ అధ్యక్షులు కాండ్రేగుల జగన్, ఎంపీటీసీలు బొడ్డేడ బుజ్జి, మళ్ల కాశి సురేష్, నాయకులు మొల్లేటి శంకర్, బొడ్డేడ బుజ్జి, కరోతి విజయ్ కుమార్, సూరిశెట్టి శ్రీనివాసరావు, గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్లు, సచివాలయ సిబ్బంది, డి ఎల్ డి వో మంజులవాని, ఎండిఓ మన్మధరావు, ఈఓఆర్డి వెంకటలక్ష్మి, వైద్యులు, వైద్య సిబ్బంది, గృహసారధులు, కన్వీనర్లు, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కళింగ సామాజిక వర్గ అభివృద్ధికి కృషి చేస్తా

### ఎమ్మెల్యే వాసుపల్లి

### దక్షిణ కళింగ సంఘం ఏర్పాటు

### కలింగ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల రవీంద్ర భరత్



విశాఖపట్నం, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:దక్షిణ నియోజకవర్గంలో నివాసం ఉంటున్న పలు వార్డులకు చెందిన కళింగ సామాజిక వర్గ ముఖ్య నాయకులు ఆంధ్రప్రదేశ్ కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సనపల రవీంద్ర భరత్ ఆధ్వర్యంలో ఆశీలమెట్ట వద్ద ఉన్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ గారి కార్యాలయంలో వాసుపల్లి గారిని మర్యాదపూర్వకంగా కలిసి అనంతరం పత్రిక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా రవీంద్ర భరత్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గణేష్ కుమార్ గారి ఆశీర్వాదాలతో నియోజకవర్గంలో ఉన్న కళింగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులందరినీ ఏకతాటి మీదకి తీసుకొచ్చి వారి అందరి శ్రేయస్సు కొరకు దక్షిణ కళింగ సంఘం పేరుతో సంఘం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు అనంతరం మాట్లాడిన వాసుపల్లి గణేష్ కుమార్ గారు కళింగ సామాజిక వర్గం పట్ల తనకు ఎంతో అభిమానం కలిగి ఉన్నానని వారి కృషికి ఎల్లప్పుడు సహకరిస్తానని చెబుతూ ఏ కష్టం వచ్చినా తన వద్దకు రావాలంటూ అదే విధంగా కళింగ సామాజిక వర్గ అభివృద్ధికి దక్షిణ నియోజకవర్గం పరిధిలో సామాజిక భవనం ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పి హామీ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా హాజరైన కళింగ సామాజిక వర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తమ్మినేని శ్రీనివాసరావు,అమృత హాస్పిటల్ ఎండి డాక్టర్ చలపతిరావు, సౌఖ్య గెస్ట్ హౌస్ అధినేత కొప్పల సాయి, పైడి గోపాలరావు, మెట్ట భాస్కర్, పేడాడ అప్పలనాయుడు, భాగాన తాతారా వు,న్యాయవాది మూల ఉమామహేశ్వరరావు, బమ్మిడి భాను ప్రకాష్, బమ్మిడి హరి ప్రసాద్,మెట్ట పాపారావు, చింతాడ రాజేష్ ,అఖిల్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పసలమ్మ తల్లి పండుగ



సబ్బవరం, అక్టోబర్15, మేజర్ న్యూస్: పలు గ్రామాల్లో పసలమ్మ తల్లి పండుగ ఘనంగా నిర్వహించారు. సబ్బవరం మండలంలోని అరిపాక గ్రామ పంచాయితీ పెదయాతపాలెంలో వైకాపా నేత వైస్ ఎంపీపీ భర్త శరగడం రాము (వాయుపుత్ర రాము) ఆధ్వర్యంలో పసల తల్లి పండుగ ఘనంగా నిర్వహించారు. పొలాల్లో ఉన్న చెట్టుకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాయుపుత్ర రాము మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న పశు వులు ఆయురారోగ్యాలతో ఉండాలని రైతులకు వెన్నుదన్నుగా పశువుల ఉంటాయని నమ్మకంతో రైతులు పశువులు కి పూజ చేయడం ఆనవాయితీ అని అన్నారు. కాళ్ళ శ్రీనివాసరావు, కాళ్ళ చంద్ర రావు, శరగడం కోటేశ్వరరావు, శరగడం శివ సత్యనారాయణ, రాపేటి శివ సత్యనారాయణ, బొడ్డేటి కాశి సూరి అప్పారావు, శరగడం వినోద్ ,గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు. అలాగే మొగలి పురంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గండి రవి ఆధ్వర్యంలో నాయకులు, రైతులు, పసలమ్మ పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తమరణ బంగారు నాయుడు, అంగటి నాని, తదితర ఇతర నాయకులు రైతులు పాల్గొన్నారు.

## అంగరంగవైభవంగా దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠ



సబ్బవరం, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్: సబ్బవరం మండలంలోని విలీన గ్రామమైన జీవీఎంసీ 88 వ వార్డు అజనగిరిలో శ్రీ వరసిద్ది వినాయక సాయి బాబా సహిత రామాలయంలో గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు ప్రోత్సాహంతో దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక వైస్సార్సీపీ నాయకులు నరాపిన్ని అప్పలరాజు దంపతులు దుర్గాదేవి విగ్రహాన్ని విరాళంగా ఇచ్చి ప్రతిష్ఠ పూజలో మహిళలతో కలిసి పాల్గొన్నారు. అర్చకులు దుర్గాదేవి కలశ ప్రతిష్టతో అమ్మవారి పూజను జరిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తమ గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో అమ్మవారిని విగ్రహ ప్రతిష్ఠ చేసినట్లు తెలిపారు. గ్రామ పెద్ద సుదీర్ఘకాలం రాజకీయ అనుభవం ఉన్న నేత మాజీ సర్పంచి ఇందల సీత రామయ్య మనవరాలు, విశాఖ స్టీల్ ప్లాంట్ విశ్రాంత కార్మిక సంఘ నేత కండేపల్లి ఎర్నిబాబు కుసుమ కుమారిలా కుమార్తె మౌనిక మాట్లాడుతూ, తన గ్రామంలో తాతయ్య సుమారు 25 సంవత్సరాలు క్రితం దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల కి అంకురార్పణ చేసి తన తండ్రి తరం తో పాటు తమ తరానికి స్ఫూర్తి నింపారు. అని తమ తోటి వారు ప్రతిరోజూ ఒక్కక కార్యక్రమం తో అమ్మవారికి పూజలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కండేపల్లి ఎర్నిబాబు, గ్రామ మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శాఖ గ్రంధాలయంలో దసరా శిక్షణ తరగతులు

సబ్బవరం, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్: సబ్బవరం శాఖ గ్రంధాలయంలో దసరా శిక్షణ తరగతులు ఆదివారం నుంచి ప్రారంభించామని శాఖ గ్రంధా లయ అధికారి వి శిరీషా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ తరగతులలో ప్రతిరోజూ ఒక్కొక కార్యక్రమం కింద డ్రాయింగ్, క్రాఫ్ట్, పెయింటింగ్, విద్యార్థులకి నేర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ స్కూల్ విద్యార్థులు పాల్గొనగా శాఖ గ్రంధాలయ అధికారి శిరీషా ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.



# చంద్రబాబును అరెస్ట్ చేయడం అన్యాయం

**-వ్యవస్థలను మేనేజ్ చేసి పైశాచిక ఆనందం పొందుతున్న ముఖ్యమంత్రి**
**-పవన్ కళ్యాణ్ గురించి అవహేళన గా మాట్లాడితే చూస్త ఊరుకోం: బేబి నాయన**



బొబ్బిలి,అక్టోబర్15(మేజర్న్యూస్):తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు భార్య శ్రీమతి నారా భువనేశ్వరిని,నందమూరి బాలకృష్ణను,నారా లోకేష్ను,నందమూరి రామకృష్ణ తదితర పెద్దలను శనివారం రాజమండ్రిలో కలిసి సంఘీభావం తెలపడం జరిగిందని బొబ్బిలి తెదేపా ఇంచార్జ్ బేబీనాయన అన్నారు. 73 ఏళ్ళ వయసు గల మాజీ ముఖ్యమంత్రి, జాతీయ నాయకులు చంద్రబాబు నాయుడును జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ప్రభుత్వం కుట్ర పన్నిందని తెలిపారు. చంద్రబాబు నాయుడు ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు అవహేళన గా మాట్లాడడం మంచి పద్దతి కాదని హితవు పలికారు.ఆయన చర్మ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయం పై వైద్య నిపుణులు పరిశీలించిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యవస్థలను మేనేజ్ చేస్తూ, ఇలా పైశాచిక ఆనందాన్ని పొందుకోవడం మంచిది కాదు అని విమర్శలు చేశారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన చంద్రబాబు నాయుడు విషయంలో ఇలా ప్రవర్తించడం ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు. ఏదో ఒక రోజు చంద్ర బాబు నాయుడు ధర్మం,నీతి,న్యాయం తో బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు అరెస్టు పై ఆయన కుటుంబం ధైర్యంగా ఉండాలని తాము కోరామని, మమ్మల్ని ధైర్యం గా ఉండాలి కోరడంతో తాము స్వాగతించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. అలాగే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితం గురించి కొంతమంది విమర్శలు చేయడం మంచిది కాదని, ఇంకోసారి ఇలాంటివి తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని బేబి నాయన హెచ్చరించారు.

# పెరుమాలిలో ఘనంగా దేవీ ఉత్సవాలు ప్రారంభం



తెర్లాం,అక్టోబర్15(మేజర్న్యూస్)మండల పరిధిలోని పెరుమాలి గ్రామంలో దేవి ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా క్షత్రియ యూత్ వారి ఏర్పాటు చేసిన దేవి విగ్రహం ప్రజలకు కన్నుల పండుగగా ప్రతిష్ట చేసి విగ్రహారాధన వైభవంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ వేదమూర్తులైన శ్రీనివాస ఆచార్యులు అమ్మవారి కుంకుమ పూజ దీపారాధన తదితర పూజా కార్యక్రమాలు నిండుగా భక్తి భావన తో నిర్వహించారు. ముఖ్యంగా దేవి ఉపవాసకులు భక్తులు రాజా%శీ% లో వెలసి ఉన్న నవదుర్గ ఆలయ భక్తులు 40 రోజుల దీక్షను పాటిస్తూ దేవి భజనలు చేస్తూ ఆరాధన కార్య క్రమాలు అలరించాయి. విగ్రహ ప్రతిష్ఠ కార్య క్రమాన్ని కి సర్పంచ్ ప్రతినిధి ఎస్. అప్పల నరసింహం రాజు ఎం.పి.టి.సి. ప్రతినిధి పి. అప్పల రాజు తదితరులు పాల్గొన్నారు.అలాగే పలు గ్రామాలలో దేవి ఉత్సవాలు ఘనంగా నే నిర్వహించి ఆ దుర్గా దేవి నీ భక్తి పారవశ్యంతో పూజలు నిర్వహించి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు.

# నిరుపేదలకు రగ్గులు పంపిణీ-సూరిబాబు



బొబ్బిలి,అక్టోబర్ 15(మేజర్ న్యూస్):పట్టణంలోని నిరుపేదలకు శనివారం నిరుపేదలకు రగ్గల ను రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ అందవరపు సూరిబాబు చేతులు మీదుగా అందజేశారు.వాసవి కళింగ వైశ్య సంఘ భవనము నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కోమటి వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ అయినటు వంటి శ్రీ అందవరపు సూరిబాబు మరియు సహచరా డైరెక్టర్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి 56 బిసి కార్పొరేషన్ల పర్సన్ ఇంచార్జ్ శ్రీ చిన్న బాబు ఆధ్వర్యంలో కార్పొరేషన్ మీటింగ్ జరిగినది. ఈ కార్పొరేషన్ సమావేశం అనంతరం బొబ్బిలిలో ఉన్నటువంటి సంఘ భవనము నందు కార్పొరేషన్ చైర్మన్ శ్రీ సూరిబాబు ని మరియు డైరెక్టర్స్ ని మరియు పర్సనల్ ఇన్చార్జి చినబాబు ని మన సంఘ పెద్దల సమక్షంలో వారిని సన్మానించి గౌరవించడం జరిగినది. ఈ సన్మాన కార్యక్రమం అనంతరం బొబ్బిలిలో ఉన్నటువంటి 40 మంది నిరుపేదలకు కార్పొరేషన్ చైర్మన్ సొంత నిధుల తో రగ్గులు పంపిణీ చేయడం జరిగినది. మరి ఈ కార్పొరేషన్ సమావేశంలో మన కులాన్ని ఓబీసీ లో చేర్చడం గురించి జగన్మోహన్ రెడ్డి కి మన ఎంపీ అయినటువంటి బెల్లాన చంద్రశేఖర్ రావు ద్వారా మరొకసారి తెలియపరచుటకు నిం ణ్ణయం జరిగినది.ఈసమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కోమటి వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ కింతలి

# కాళికాదేవి ఆలయంలో ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు

**బాలా త్రిపుర సుందరి అవతారంలో కాళికాదేవి**

పూసపాటిరేగ : మండలంలోని కుమిలి ద్వాదశ దేవాలయాల్లో వేంచేసి ఉన్న కాళికాదేవి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం వైభవపేతగ్గా ప్రారంభమయ్యాయి. తొలి రోజు అయినా పాడ్యమి సందర్భంగా అమ్మవారికి స్వర్ణ కవచ ధారణ రూపంలో కాళికాదేవి అమ్మవారు దర్శనమిచ్చారు. అమ్మవారికి సుద్దోదిక స్నానంతో పాటు వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. అమ్మవారికి మంత్ర పుష్పాలతో పాటు దేవి ఖడ్గమాల, లలితా సహస్ర నామాలతో కుంకుమ పూజలను నిర్వహించారు. కోరుకున్న కోరికలు నెరవేరాలని భక్తులచే సుదర్శన హొమాన్ని కూడా నిర్వహించారు.. ఆలయ కార్య





నిర్వహణ అధికారి ఆదేశాల మేరకు దేవీ నవరాత్రుల సందర్భంగా భక్తుల కా అన్నదాన కార్యక్రమం తో పాటు తీర్థప్రసాదాలను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది బ్రహ్మానంద రెడ్డి, ప్రసాద్ రావుల కూడా పాల్గొన్నారు.

## వైభవంగా దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

బొబ్బిలి: అక్టోబర్ 15(మేజర్ న్యూస్):దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగం గా బొబ్బిలి మండలం పక్కి గ్రామంలో వైభవంగా దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను బొబ్బిలి ఎమ్మెల్యే శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు చేతులు మీదుగా శనివారం ప్రారంభించారు. ముందుగా దుర్గాదేవి బొమ్మను ప్రతిష్ఠించి వేద పండితుల మంత్రోచ్ఛారణ నడుమ దుర్గాదేవికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ మహంకాళి దుర్గాదేవి ఆశీస్సులు గ్రామ,నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.పక్కి గ్రామంలో వరసగా 7వ సంవత్సరం మహంకాళి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవడం శుభపరిణామం అని అన్నారు.9 రోజులు పాటు నిర్వహించే ఈ ఉత్సవాల్లో భక్తులంతా భక్తి శ్రద్ధలతో దుర్గాదేవిని పూజించి దేవి కరుణా కటాక్షాలు పొందాలని కోరారు.



## బొబ్బిలిలో నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



బొబ్బిలి,అక్టోబర్15(మేజర్ న్యూస్):విజయనగరం జిల్లా బొబ్బిలి బైపాస్ రోడ్డు నందు వెలసిన శ్రీ శ్రీ శ్రీ దాడితల్లి అమ్మవారి ఆలయంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు శనివారం ప్రారంభం అయ్యాయి.ఉదయం నాలుగు గంటల నుండి దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దాడి తల్లి అమ్మవారికి అర్చకులు పిండిప్రోలు మణికుమార్ శర్మ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు ఘనంగా జరిగాయి.ఇందులో స్త్రీలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

## నేడు తెర్లాంలో వైసీపీ మండలపార్టీ విస్తృత సమావేశం

తెర్లాం,అక్టోబర్15(మేజర్ న్యూస్) నేడు తెర్లాం మండల కేంద్రంలో గల పాత సినిమా హల్ వద్ద ఉదయం10 గంటలకు బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అధ్యక్షతన వైసిపి తెర్లాం మండల విస్తృత స్థాయి సమా వేశం నిర్వహించడం జరుగుతునీ మండల పార్టీ అధ్యక్షులు తెంటు సత్యం నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఆనాటి సమావేశానికి బొబ్బిలి ఎమ్మెల్యే శ %శీ% బ %శీ%గి వెంకట చిన్నప్పలనాయుడు హాజరవుతారని అతని అధ్యక్షతన సమావేశం జరుగుతుందని ఆయన తెలిపారు. కావున మండలం లోని ఎంపీపీ,జడ్పీటీసీ,వైస్ ఎంపీపీలు,సర్పంచులు, ఎంపీటీసీలు,పిఏసీఎస్ అధ్యక్షులు,సచివాలయ కన్వీనర్లు, గృహసా రధులు,వాలంటీర్లు,వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా మిత్రులు,పెద్ద ఎత్తున ఈ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## గ్రంథాలయంలో చదవడం మాకిష్టం

తెర్లాం,అక్టోబర్15(మేజర్న్యూస్) స్థానిక గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని స్థానిక గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి ఆదివారం నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన ప్రకటనలో తెలిపారు. స్థానిక గ్రంథాల యంలో కథలు అనేక విలువైన పుస్తకాలు ఏర్పాటు చేసి విద్యా ర్థులకు పాఠ కులకు అందించడం ఎంతో ఆనంద ఆనంద దగ్గర విషయమని స్థానికులు తెలిపారు .పోటీ పరీక్షలకు కావలసిన పుస్తకాలు సమకూర్చాలని స్థానిక గ్రంథాలయ అధికారుల కోరగా వారు సూచనల మేరకు వివిధ పుస్తకాలను కొంతమంది సౌజన్యంతో తెచ్చి పుస్తకాలను గ్రంథాలయంలో ఉంచి విద్యార్థుల జ్ఞానానికి ఉన్నత భవిష్యత్తుకు ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు అభినందిస్తున్నారు.ఈ సందర్భంగా పాఠకులకు పాటలు గేయాలు కథలు పై పోటీలు ఏర్పాటు చేసి విజయవంతంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.



## ఇందిరమ్మ కాలనీలో నకిలీ పట్టాలపై దర్యాప్తు చేయాలి

**రాజకీయ ఒత్తిళ్లు కు లొంగ వద్దు: సిపిఎం నాయకులు**

బొబ్బిలి,అక్టోబర్ 15(మేజర్ న్యూస్):ఇందిరమ్మ కాలనీలో నకిలీ ఇళ్ల పట్టాలపై సమగ్ర దర్యాప్తు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.శంకరరావు డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీలో ప్రభుత్వ ఇళ్ల స్థలాలను కొంతమంది అక్రమార్కులు రాజకీయ అండతో కబ్జా చేసి కింద స్థాయి రెవెన్యూ ఉద్యోగులు సహకారంతో నకిలీ పట్టాలను తయారు చేసి అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఇళ్ల స్థలాలు కబ్జా, నకిలీ పట్టాలపై గతంలో పోరాటం చేశామని, మీడియాలో కూడా పలు కథనాలు ప్రచురితమైనట్లు చెప్పారు. నకిలీ పట్టాలను గుర్తించేందుకు ఆర్డీఓ, తహశీల్దార్ వీఆర్వోలతో నాలుగు టీములను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా ఇందిరమ్మ కాలనీలో సమగ్ర దర్యాప్తు చేసి ఇళ్ల స్థలాలు కబ్జా, నకిలీ పట్టాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలు కబ్జా చేసిన వారిని, నకిలీ పట్టాలకు సహకరించిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో పోరాటం చేస్తామన్నారు. ఆయనతో సీపీఎం మండల కార్యదర్శి ఎస్.గోపాలం ఉన్నారు.



## కొండాపురంలో బాబుతో నేను సైతం..



పాలకొండ,(మేజర్‌న్యూస్)మండలంలో కొండాపురం గ్రామంలో ఆదివారం బాబుతో నేను సైతం కార్యక్రమంలో బాగంగా ఇంటి ఇంటికి వెళ్లి చంద్ర బాబుని అన్యాయంగా,అక్రమంగా అరెస్ట్ చేసి,రిమాండ్ కు తరలించిన విధానాన్ని నియోజకవర్గ బాధ్యులు నిమ్మక జయ కృష్ణ ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచారు.బాబు ఈ రాష్ట్రానికి,యువత కోసం చేసిన మేలును ప్రజల కు వివరించారు. ఈయన తో పాటు రాష్ట్ర కార్యదర్శి కర్నెన అప్పలనాయుడు,పాలకొండ టౌన్ పార్టీ అధ్యక్షులు గంట సంతోష్,పాలకొండ మండల పార్టీ అధ్యక్షులు గండి రామినాయుడు,ఎంపీటీసీ కరణం నారాయణరావు,సర్పంచ్ రాయి రామక్రిష్ణ,మరియు కొండాపురం గ్రామా పెద్దలు,క్లస్టర్ ఇంచార్జ్ లు,యూనిట్ ఇంచార్జ్ లు,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కరెంటు షార్ట్ సర్క్యూట్ అయ్యి పత్తి దగ్ధం

పాచిపెంట, అక్టోబర్ 15, మేజర్ న్యూస్: పాచిపెంట మండలం మోసురులో ఆదివారం జరిగిన షార్ట్ సర్క్యూట్ అయ్యి పత్తి పంట కాలిపోయింది. గ్రామానికి చెందిన రైతు గొర్లే అప్పలనాయుడు పత్తి పంటను మేడపై ఎండబెట్టారు. మెడపై నుండి విద్యుత్ వైర్లు ఉండడంతో షార్ట్ సర్క్యూట్ జరిగి పత్తి కాలిపోయిందని రైతు అప్పల నాయుడు తెలిపారు. సుమారు 25 వేల రూపాయలు పంట నష్టం వాటిలిందని రైతు తెలిపారు. మేడ పైన ఉన్న విద్యుత్ వైర్లు తొలగించాలని అధికారులకు పలు మార్లు తెలిపిన పట్టించుకోలేదని ఆరోపించారు. అధికారులు స్పందించి వైర్లు తొలగించాలని కోరారు.



## రోడ్డు ప్రమాదంలో జారఖండ్ వాసి మృతి

పాచిపెంట,అక్టోబర్15,మేజర్ న్యూస్: మండలంలోని గురువు నాయుడు పేట గ్రామ సమీపంలో నిర్మాణం చేపడుతున్న హరిత రహదారిపై శనివారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో జారఖండ్ వాసి మృతి చెందాడు. పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం విశాఖ నుండి రాయపూర్ వరకు నిర్మాణం చేపడుతున్న హరిత రహదారి నిర్మాణ పనుల కోసం జార?ండ్ నుంచి వచ్చిన కైలాస భరక్ అనే వ్యక్తి పని ముగించుకుని తిరిగి వాళ్ళ క్యాంప్ ప్రదేశానికి వచ్చే సమయంలో, అటుగా ద్విచక్ర వాహనంపై వస్తున్న గురువు నాయుడుపేట గ్రామానికి చెందిన సన్యాసిరావును లిఫ్ట్ అడిగి ఆ ద్విచక్ర వాహనంపై వస్తుండగా రహదారిపై ఉన్న మొక్కజొన్న కుప్పను చూసుకోకుండా ఎక్కించడంతో, ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడింది, ఈ ప్రమాదంలో జార?ండ్ వాసి కైలాస భరక్ తల వెనుక భాగాన గాయమై తీవ్ర రక్తస్రావం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సన్యాసిరావు కి స్వల్ప గాయాలయ్యాయని, దీనిపై కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సాలూరు సిహెచ్ సి కి తరలించినట్లు హెచ్ సి కృపారావు తెలిపారు.



## కోరిన కోరికలు తీర్చే కొత్తమ్మ తల్లి

సంతబొమ్మాళి, అక్టోబర్ 15,(మేజర్ న్యూస్):కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం గా పేరొందిన శ్రీ కొత్తమ్మ తల్లి ఉత్సవాలు ఈ నెల 17నుంచి 3రోజులు పాటు జరగనున్నాయి. సంతబొమ్మాళి పంచాయతీ పరిధిలో ని శివ రాం పురం గ్రామం లో వెలసిన శ్రీ కొత్తమ్మ తల్లి 16వార్షికోత్సవం సందర్భంగా ఆలయ ధర్మకర్త ఐక చిన్న మల్లేష్ ఆధ్వర్యంలో గ్రామం లోని పెద్దలు, యువత పెద్ద ఎత్తున ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.మొదటి రోజు అమ్మవారి తిరువీధితో ప్రారంభం కానున్న ఈ ఉత్సవాలు రెండో రోజు పెద్ద ఎత్తున అన్న సమారాధన,చివరి రోజున మేళతాళాలు తో అమ్మవారి ఊరేగింపు, మొక్కులు తీర్చు కుంటారు. ఈఉత్సవాలు సందర్భంగా మూడు రోజులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి.



# ఇ.వి.ఎమ్ గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్.పి

పార్వతీపురం,అక్టోబరు 15 : ఇవిఎమ్ గొదాములను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఇన్ ఛార్జ్ పోలీస్ సూపరింటెండెంట్ జి.ఆర్.రాధిక ఆదివారం తనిఖీ చేసారు. సోమవారం నుంచి సుమారు 20 రోజుల పాటు ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు ఇ.వి.ఎమ్ ల మొదటి దశ తనిఖీలను బెంగుళూరు బి.ఇ.ఎల్ ఇంజినీర్లు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, ఇన్ ఛార్జ్ పోలీస్ సూపరింటెండెంట్ ఆదివారం పరిశీలించారు. ఎన్నికల కమీషన్ నిబంధనలు మేరకు తనిఖీలను చేయనున్నారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధిలకు ఉన్న సందేహాలు, అపోహలను నివృత్తి చేసేందుకు మొదటి దశ ఇ వి ఎమ్ ల తనిఖీలకు ప్రతి రోజు హాజరు కావాలని ఇప్పటికే సమాచారం అందించారు. ఇ వి ఎమ్ గోదాముల వద్ద భద్రతను, వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లను నిశితంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు 3242 బేలట్ యూనిట్లు, 2559 కంట్రోల్ యూనిట్లు, 3162 వివి పాట్ లు కలిపి మొత్తం 8980 కేటాయించినట్లు తెలిపారు. 8 బేలట్ యూనిట్లు, 2 కంట్రోల్ యూనిట్లు, 17 వివి పాట్ లు వెరసి 27 తిరిగి పంపించడం జరిగిందని అన్నారు. ఇవిఎమ్ ల తనిఖీలు నిర్వహణ సమయంలో మొబైల్ ఫోన్లు లోపలికి అనుమతించడం జరగదని, ఏర్పాటు చేసిన కౌంటర్లలో విధిగా డిపాజిట్ చేయాలని చెప్పారు. డిజిటల్ చేతి గడియారం, ఎయిడ్ పాడ్స్ అనుమతించరని ఆయన వెల్లడించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరై ఎటువంటి సందేహాలు ఉన్నా నిపుణుల వద్ద నివృత్తి చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇంఛార్జి డి.ఎస్.పి జి.మురళీధర్, తహశీల్దార్ ఎన్.శివన్నారాయన, ఈ సెక్షన్ పర్యవేక్షకులు డి.రవి కుమార్, ఉప తాసిల్దార్ టి.వెంకట రమణ, బిజెపి, బీఎస్పీ, టిడిపి, వైసిపి రాజకీయ పార్టీల ప్రతినిధులు పారిశర్ల అప్పారావు, ఏ. భాస్కరరావు, బి.సీతారామా రావు, సి.హెచ్.సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్ర అభివృద్ధి చేసే నాయకుడికి జైలు శిక్షా?

పాచిపెంట, అక్టోబర్ 15, మేజర్ న్యూస్:తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పార్టీ ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం ఏడు గంటల నుండి 7:5 నిమిషాల్లోపు చేతులకు సంకెళ్లు వేసుకుని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిన్నింటి ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు పిన్నింటి ప్రసాద్ బాబు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే నాయకుడికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గౌరవం ఇదేనా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో సైకో పాలన కొనసాగుతుందని తెలిపారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం న్యాయానికి సంకెళ్లు వేస్తూ పరిపాలిస్తుందని ఆరోపించారు. మా పార్టీ నాయకుడు అధినేతను అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టి మానసికంగా గురి చేస్తున్నారని ఆరోపించారు. న్యాయ వ్యవస్థ కళ్ళు తెరిచి ఆంధ్ర రాష్ట్రంలో న్యాయాన్ని బ్రతికించే విధంగా చర్యలు తీసుకోవాలని న్యాయ వ్యవస్థను ఆయన కోరారు. న్యాయ వ్యవస్థ పట్ల రాష్ట్ర ప్రజలకు గౌరవం కలిగేటట్లు ఉండేలా తప్ప రాష్ట్ర ప్రభుత్వానికి బానిసగా వ్యవహరించు కూడదని ఆయన అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ పిన్నింటి ఈశ్వరరావు, పాచిపెంట సర్పంచ్ పాచిపెంట సంతోషి, మిర్తి వలస సర్పంచ్ కొత్తల పోల్ నాయుడు, దత్తి పైడిపు నాయుడు, కనకల సూర్యనారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కోటదుర్గమ్మ తల్లిని దర్శించుకున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

పాలకొండ, (మేజర్‌న్యూస్) పాలకొండలో వెలిసి ఉన్న ప్రత్యక్ష దైవం కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ శ్రీ శ్రీ కోటదుర్గ అమ్మవారిని దర్శించుకున్న కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. మన్యం జిల్లా పాలకొండ పట్టణ%శీ%లో కోట దుర్గ అమ్మవారిని స్పీకర్ తమ్మినేని సీతారాం కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు.అనంతరం. స్పీకర్ తమ్మినేని సీతారాం కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం చేసుకున్న అనంతరం స్పీకర్ తమ్మినేని సీతారాం దంపతులకు వేద ఆశీర్వచనం అందజేశారు అనంతరం ఆలయ కమిటీ తీర్థప్రసాదాలు, అమ్మ వారి చిత్ర పటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యం ఎల్ సి మండలి విప్ పాలవలస విక్రంత్, ఎం ఎల్ ఎ విశ్వసరాయి కళావతి బూర్జ మండల పార్టీ అధ్యక్షులు టిట్కో డైరెక్టర్ కండపు గోవిందరావు ఎంపీపీ కర్ణేన నాగేశ్వరరావు జడ్పిటిసి బెజ్జపురం రామారావు తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం



# ప్రజారోగ్యానికి శుభ్రత ప్రధానం-జిల్లా డిసిసిబి ఛైర్మన్ కరిమి

పోలాకి మేజర్ న్యూస్ : ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలంటే శుభ్రత పరిశుభ్రత ప్రధానమని జిల్లా డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు అన్నారు. ఆదివారం వెలుగు కార్యాలయంలో ఏపిఎం రాజారావు ఆధ్వర్యంలో గ్లోబల్ హ్యాండ్ వాష్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతు ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే ముందుగా చేతులు సబ్బుతో శుభ్రపరుచుకోవాలని అన్నారు. అనారోగ్యముతో ఉండడానికి ముఖ్య కారణం మనలో శుభ్రత లేకపోవడమే అని అన్నారు. మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలని శుభ్రత పరిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించాలని మన పరిసరాలను సుబ్రపరుచుకునే బాధ్యత మన అందరి పై ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆచరించేటప్పుడే మనమంతా ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమానికి నరసన్నపేట స్పెషల్ ఆఫీసర్ వైకుంఠ రావు సంతలక్ష్మీపురం సర్పంచ్ ప్రతినిధి వైవి రమణ యువజన నాయకులు ఆర్ త్రినాధ రావు గోవిందరావు సీసీలు తదితరులు పాల్గొన్నారు.



# మహిళాసంఘాల సభ్యులు వ్యాపారవేత్తలుగా మారాలన్నదే లక్ష్యం

**సిబ్బంది సహకారంతో ప్రభుత్వ లక్ష్యమునుఅధిగమిస్తాం..... మండలమహిళాసమాఖ్య అధ్యక్షురాలుగంటలక్ష్మీవెల్లడి**



**గరుగుబిల్లి అక్టోబర్ 15, మేజర్న్యూస్:** మహిళాసంఘాలసభ్యులు వ్యాపారవేత్తలుగా మారాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఈలక్ష్యాన్ని అధిగమించేందుకుమండల వైయస్సార్ క్రాంతి పదం సిబ్బంది సహకారంతో తన వంతు కృషిచేస్తానని మరోసారిమండలమహిళా సమైక్య అధ్యక్షు రాలుగా ఎంపికైనగంట లక్ష్మివెల్లడించారు. ఈమేరకు శనివారం"మేజర్ న్యూస్" ప్రతినిధితో మాట్లాడారు. మహిళా సంఘాల సభ్యులు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలతో చిన్నచిన్న వ్యాపారాలకే పరిమితమవుతున్నారుతప్ప పెద్దవ్యాపారాలు చేసేందుకు ముందు కురావడంలేదని తెలిపారు.మహిళలు ఆర్థికంగానే కాకుండా వ్యాపార వేత్తలుగాఎదిగేదుకు ప్రభుత్వంస హాయసహకారాలు అందిస్తుందని ఈనేపథ్యంలో పెద్దపెద్దవ్యాపారాలు చేసేందుకు మహిళా సంఘాలుముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందనిఈసందర్భంగా పేర్కొన్నారు. తనపైనమ్మకం వుంచిమరోసారి మండలమహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా ఎంపిక చేయడంతో తనపైమరింతబాధ్యతలు పెరిగాయని ఈసందర్భంగాే ఎర్కొన్నారు.రాష్ట్ర శ్రీనిధిమహిళాకోఆపరేటివ్ సొసైటీబ్యాంకు ద్వారా మండలంలోని మహిళా సంఘాలసభ్యులకుస్త్రీనిధి రుణాలు మంజూరుకు తనవంతుకృషిచేస్తానని తెలిపారు.అదేవిధంగా మండలానికి సంబంధించి శ్రీనిధిరుణాలలక్ష్యాలను అధిగమించనున్నామని చెప్పారు. ప్రభుత్వంఅమలు చేస్తున్న సంక్షేమ పథకా లను మహిళాసంఘాల సభ్యులకు ఎంతగానో ఉపయోగపడు తున్నాయ న్నారు. ప్రభుత్వంమంజూరు చేస్తున్నపలుపథకాలపై వైయస్సార్ క్రాంతి పదం సిబ్బంది సహకారంతో గ్రామస్థాయిలో మహిళల సంఘాలసభ్యులకుమరింత అవగాహనకల్పించనున్నామన్నారు.అదేవిధంగామహిళా సంఘాలస భ్యులకుస్త్రీనిధి రుణాలతో పాటు,బ్యాంకు లింకేజీ రుణాలను మండలవైయస్సార్ క్రాంతి పదం సిబ్బందిపెదిరెడ్ల. అప్పలనాయుడు, చందానతిరుపతిరావు, బొంగురామినాయుడు,చింతాడ ప్రసాద్,కింజంగి. కృష్ణ,వి. లక్ష్మణరావులసహకారంతో మంజూరుచేయనున్నా మని పేర్కొన్నారు.మరోసారి మండలమహిళా సమైక్య అధ్యక్షురాలుగా ఎన్నుకున్న మహిళాసంఘాలసభ్యులు, గ్రామైఖ్యసంఘం అధ్యక్షులు,వివోఏలకు కృతజ్ఞతలుతెలిపారు.

## 18న మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు జిల్లాకు రాక

**విజయనగరం బ్యూరో అక్టోబరు 15,మేజర్న్యూస్:** సి.రాఘవాచారి ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీ కొమ్మినేని శ్రీనివాసరావు అక్టోబరు 18వ తేదీన జిల్లాలో పర్యటించనున్నట్టు అకాడమీ కార్యదర్శి ఎం.బాలగంగాధర తిలక్ తెలిపారు. మీడియా అకాడమీ చైర్మన్ బుధవారం ఉదయం 9.30 గంటలకు నగరానికి చేరుకొని శ్రీపైడితల్లి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుంటారని పేర్కొన్నారు. 10.00 గంటలకు స్థానిక మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడతారని వెల్లడించారు. 11.00 గంటలకు రామతీర్థంలోని శ్రీరామస్వామి దేవస్థానం సందర్శించి పూజలు నిర్వహిస్తారని అనంతరం శ్రీకాకుళం బయలుదేరి వెళ్లనున్నట్టు పేర్కొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన దసరా ఉత్సవాలు



**విజయనగరం టౌన్, అక్టోబర్ 15,మేజర్న్యూస్:**పట్టణంలో 38వ డివిజన్ కొత్త దుప్పాడలో దసరా ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దుర్గాదేవి విగ్రహాన్ని కొత్త దుప్పాడలో మేళా తాళాలు, పులి వేషాలు, డప్పు వాయిద్యాలు మధ్య ఘనంగా ఊరేగించి అమ్మవారిని మండపంలో ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో కొత్త దుప్పాడ దుర్గాదేవి ఆలయ కమిటీ ప్రతినిధులు, కార్పొరేటర్ తోగురోతు సంధ్యారాణి, మాజీ కౌన్సిలర్లు బొబ్బాది త్రినాధ రావు, కరణం రమణారావు పాల్గొన్నారు.

# ఇద్దరూ..ఇద్దరే!

## మ్యాజిక్‌లో దూసుకుపోతున్న వసంత్, చందు

**అవార్డులు, రివార్డులూ వీళ్లకు కొత్తేమీ కాదు ఎక్కడ చేయి వేసినా డబ్బులు తీయడం వసంత్‌కు ప్రత్యేకం మ్యాజిక్, మిమిక్రీ, జగ్లింగ్ చందూ సొంతం**

(యు.వి.భాస్కరరావు)

విశాఖ మ్యాజిక్ ప్రపంచంలో ఇద్దరూ ఇద్దరే. ఒకరు వసంత్, మరొకరు చందు. అంతకు మించి వీరిద్దరూ మంచి స్నేహితులు కూడా. నీళ్లలో నుంచీ డబ్బులు తీయడం వసంత్ ప్రత్యేకమైతే, ఒకేసారి మ్యాజిక్, మిమిక్రీ, జగ్లింగ్ చేస్తూ పాటలు కూడా పాడడంలో చందూ బహుభాషా కోవిదుడు. వీరిద్దరి ప్రయాణంలో వారి గురువు షరీఫ్ ప్రత్యేకత ఉంది. ఆయన వద్ద నేర్చుకున్న విద్యే ఇప్పుడు వీళ్లద్దరికీ తిండి పెడుతోందని కూడా చెప్పుకోవచ్చు. ఇదీ ఆ స్నేహితుల ప్రయాణం.

**రైల్వేలో ఏసీ కాంట్రాక్టర్**

సౌతిండియా మొత్తమ్మీద ఉన్న ఐదు రాష్ట్రాల పరిధిలో జయంతి వసంత్ కుమార్ (30) ఏసీ కాంట్రాక్టర్‌గా కూడా పని చేస్తున్నాడు. ఆయన వద్ద కనీసం 30మంది సిబ్బంది ఉంటారు. చిన్నప్పుడు గారడీ చేసిన వాళ్లను చూసి ఆయన ఆకర్షితుడయ్యాడు. తాను కూడా మ్యాజిక్ రంగంలో స్థిరపడదామని 2007లో ఫీల్డులోకి వచ్చాడు. గురువు షరీఫ్ (కరోనా సమయంలో మృతి) వద్ద శిష్యరికం చేసి మ్యాజిక్ నేర్చుకున్నాడు. విచిత్రం ఏంటంటే వైజాగ్‌లో ది బెస్ట్ మెజీషియన్ ఎవరంటూ గూగుల్ తల్లిని అడిగితే వెంటనే వచ్చే సమాధానం వసంత్ పేరేనంటారు. ఆయనకు ఎన్నో అవార్డులొచ్చాయి. సమ్మర్ క్యాంపు పేరిట ఏటా ఎంతో మంది విద్యార్థులకు మ్యాజిక్ నేర్పిస్తూ వసంత్ పేరొందాడు. యాంకర్‌గానూ మెప్పిస్తున్నాడు. దువ్వాడకు చెందిన వసంత్ వద్ద విద్య నేర్చుకున్న వాళ్ల సంఖ్య సుమారు 140వరకు ఉంటుంది. వారిలో కాకినాడలో 60మంది వరకు ఉంటారు. చిత్తు కాగితాన్ని కూడా కరెన్సీ నోటు చేయడం, ఎక్కడ చేయి వేసినా







డబ్బులొచ్చేస్తుండడం ఆయన మ్యాజిక్‌లో విశేషం. ఇలా డబ్బులు సృష్టిస్తూ మ్యాజిక్ చేస్తున్న మెజీషియన్ విశాఖలో మరెవ్వరూ లేరంటారు.

**నేరెళ్ల వేణుమాధవ్ ఆదర్శం**

విశాఖకు చెందిన కూచిమంచి హిమ చందు (40) ఒకేసారి యాంకరింగ్, మిమిక్రీ, జగ్లింగ్, మ్యాజిక్ చేయగల సత్తా ఉంది. ఆయన షో చూస్తున్నంత సేపు వీక్షకులు కళ్లార్పకుండా చూస్తుంటారు. పిల్లల్ని ఆటపట్టిస్తూనే, పండగలు, విందు, వినోద్దాల్లో అందర్నీ సంతోషింపజేస్తాడు. మిమిక్రీ విధ్వాంసులు నేరేళ్ల వేణుమాధవ్ తనకు ఆదర్శమంటున్న చందును గతంలో ఎన్నో అవార్డుల వరించాయి. 2006లో డీటీసీ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో అప్పటి ఆర్థిక శాఖ మంత్రి కె.రోశయ్య చేతుల మీదుగా రాష్ట్ర స్థాయిలో ద్వితీయ విభాగంలో అవార్డు కూడా అందుకున్నారు. 2005 నుంచీ ఈ రంగంలో ఉన్న చందూ కూడా షరీఫ్ నుంచే మ్యాజిక్ విద్య నేర్చుకున్నాడు. మిమిక్రీ మాత్రం స్వతహాగానే నేర్చుకున్నానంటాడు. హరీష్ జగ్లింగ్ నేర్పించాడు. ఇప్పుడదే ఆయన వృత్తి అయ్యింది. వీరిద్దరికీ ఆల్ ది బెస్ట్ చెప్పేద్దామా మరి



## గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే సందర్భంగా భారీ ర్యాలీ

**వైయస్సార్ క్రాంతి పదం ఆధ్వర్యంలో కార్యక్రమం**



**గరుగుబిల్లి, అక్టోబర్ 15, మేజర్న్యూస్:** గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే సందర్భంగా ఆదివారం మండల వైయస్సార్ క్రాంతి పదంసిబ్బంది ఆధ్వర్యంలో భారీర్యాలీనిర్వహించారు.ఈ సందర్భముగా వైయస్సార్ క్రాంతిపదంకార్యాలయమునుండి ప్రారంభమైనర్యాలీ ప్రధానవీది తోపాటు ఆయా వీదుల్లోర్యాలీ నిర్వహిస్తూ వ్యాధుల నివారణకు సబ్బుతో చేతులు కడుక్కోవడంగురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం జరిగిన సమావేశంలోమండల వైయస్సార్ క్రాంతిపదం ఏపీఎంపెదిరెడ్ల. అప్పలనాయుడుమాట్లాడుతూ గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే సందర్భంగా మహిళా సంఘాల సభ్యులతో వ్యాధుల నివారణకు సబ్బుతో చేతులు కడుక్కోవడం గురించి ప్రజలకుఅవగాహనకల్పించేందుకు ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు.ఎప్పటికప్పుడు సబ్బుతోచేతులుకడు క్కోవడం వల్లవ్యాధులు దరిచేరవన్నారు.ఈ కార్యక్రమంలో సీసీలు చందానతిరుప తిరావు,బొంగురామినాయుడు,వి.లక్ష్మణరావు కింజంగి.కృష్ణ,చింతాడ ప్రసాద్, కొప్పర రమేష్ ఉడమలశాంతి కుమారి,వివోఏలుఇజ్జురోతు. గౌరి,గొట్టాపు.జ్యోతి, వావిలపల్లి.స్వాతి,బొబ్బిలి. జ్యోతి,తదితరులుపాల్గొన్నారు.

## గ్రంథాలయములో చదవడం మాకిష్టం కార్యక్రమం

**గ్రంథాలయ నిర్వాహకులు మధుసూదనరావు**



**గరుగుబిల్లి, అక్టోబర్ 15, మేజర్న్యూస్:**మండలకేంద్రంలోని శాఖాగ్రంథాలయంలో విద్యార్థులకు దసరాసెలవులు సందర్భముగా జిల్లా గ్రంథాలయసంస్థకార్యదర్శి ఆదేశాలమేరకు ఆదివారం చదవడం మాకిష్టంకార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా శాఖాగ్రంథాలయం నిర్వాహకులునల్ల.మధుసూదనరావు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో విద్యార్థులకు ఉపయోగపడే పలురకాల పుస్తకాలు ఉన్నాయని వీటిని చదువుకోవాలని కోరారు. పోటీ పరీక్షలకుఉపయోగపడేపుస్త కాలుసిద్ధంగా ఉన్నాయన్నారు.గ్రంథాలయములోజిల్లాగ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాలు మేరకుని ర్వహిస్తున్న చదవడం మాకిష్టంకార్యక్రమ మునువిజయవంతంగా నిర్వహించడంతోపాటువిద్యార్థులకుఆటలపోటీలు తోపాటు చదువుపైఆసక్తి కలిగించేలా పలుకార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రస్తుతంనిర్వహించిన చదవడంమాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులు అధికసంఖ్యలోపాల్గొన్నారనీ గ్రంథాలయ%శీ%నిర్వాహకులు మధుసూదనరావుతెలిపారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలోవిద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రారంభమైన దేవీ నవరాత్రులు

పరవాడ, అక్టోబర్ 15, మేజర్ న్యూస్:దసరా సంబరాలు ఈ ఏడాది ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేశామని వైసిపి సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం దేవీ నవరాత్రులు కార్యక్రమం ప్రారంభం సందర్భంగా పరవాడలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి విగ్రహాలను వైసీపీ నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు ,ఉప సర్పంచ్ బండారు రామారావు పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు





తదితరులు పాల్గొన్నారు. సంత బయలు వద్ద యంగ్ మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బొంకుల దిబ్బ వద్ద దేవి విగ్రహాలు ఏర్పాటు చేసి తొమ్మిది రోజులపాటు ఉత్సవాలు నిర్వహించనున్నారు.తానాంలో దేవీ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజల్లో మాజీ జెడ్పిటిసి టీడీపీ నాయకులు పైల జగన్నాధరావు ,సర్పంచ్ కన్నూరు దేవి ,అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కన్నురు వెంకటరమణ పలువురు గ్రామస్థాయి నాయకులు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



శాంతి స్వరూపిణి దుర్గదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు విశాఖపట్నం మేజర్‌న్యూస్

## మధురవాడలో ఘోర రోడ్డు ప్రమాదం



మధురవాడ, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్ : మధురవాడ ఎం వివి సిటీ రోడ్లో గేట్ నెంబర్ వన్ సమీపంలో ఈరోజు మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైవే నుంచి ఐటీ సెజ్ మార్గంలో వెళ్తుండగా ఈ సంఘటన జరిగింది.3285 ఉదయ్ కుమార్ 33 జగన్ 33 మాస్ట్రో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా వెనకనుంచి వచ్చిన కియా0707 కారుతో వచ్చి గట్టిగా ఢీకొని కొంత దూరం వెళ్లి అదుపుతప్పి డివైడర్ పైనుంచి అక్కడున్న విద్యుత్ స్తంభాన్ని గుద్దుకుని ఆగిపోయింది. కారు నడుపుతున్న జగన్మోహన్ 45 స్పృహ తప్పిపోవడం జరిగింది. ఈ ప్రమాదంలో బైక్ పై వెళుతున్న ఉదయ్ కుమార్ అక్కడికక్కడే మరణించాడు. మరో యువకుడు జగన్ కు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పీఎం పాలెం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన జగన్ 33 మరియు కారు డ్రైవింగ్ చేస్తున్న జగన్మోహన్ 45 ను అంబులెన్స్ లో కేజీహెచ్ కు తరలించారు. పి యం పాలెం ఎస్సై ఎస్ఐ మురళీకృష్ణ అందించిన సమాచారం మేరకు మధురవాడ హైవే నుండి ఐటీ సెజ్ కు వెళ్తున్న మార్గంలో ఎం వి వి సిటీ గేటు నెంబర్ వన్ వద్ద మాస్ట్రో ద్విచక్ర వాహనంపై అటుగా వెళుతున్న ఉదయ్ కుమార్ మరియు జగన్ లను వెనుక నుండి వచ్చిన కియా కారు వచ్చి బలంగా ఢీ కొట్టింది. కారు నడుపుతున్న జగన్మోహన్ కు సడన్ అకస్మాత్తుగా గుండె నొప్పిగా అనిపించి మైకం కమ్మడంతో ఈ ప్రమాదం జరిగినట్లుగా కార్ డ్రైవర్ జగన్ మోహన్ తెలిపారని చెప్పారు. ఈ ప్రమాదంలో ఉదయ్ కుమార్ 33 అను వ్యక్తి అక్కడికక్కడే మరణించగా జగన్ 33 తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. గాయపడిన జగన్ 33 ను స్పృహ తప్పి పడి ఉన్న కార్ డ్రైవర్ జగన్మోహన్ 45 ను కేజీహెచ్ కు తరలించామని అన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

## విద్యార్థులు పై తల్లిదండ్రులు
# సెల్ పోనులు వాడకం పై శ్రద్ధ

అచ్యుతాపురం అక్టోబర్ 15 మేజర్ న్యూస్.విద్యార్థులు ఫోన్లకు బానిసలు అవుతున్నారు.విద్యార్థులు తల్లిదండ్రులు జాగ్రత్త పడకపోతే మీరు పెట్టు కున్న అంశాలన్నీ నీరుగారిపోయాయి.విద్యార్థులు మనసంతా సెల్ ఫోన్ మీద ఉంటుంది. విద్యార్థులు మనసంతా చదువుపై కాకున్నా సెల్ ఫోన్ లో వున్న ఫోటో గ్రాఫ్,ఇన్సస్టా గ్రాఫ్, పేస్ బుక్, వాట్సప్, పేస్ బుక్,యు ట్యూబ్, షేర్స్, లైక్స్,సాటింగ్స్, గేమ్స్,. స్కూల్లో, కాలేజీలో ఉపాధ్యాయులు ఏమి చేయలేని స్థితిలో ఉన్నారు.విద్యార్థులను కాపాడుకునే బాధ్యత వారు తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని చోడపల్లి సర్పంచ్ గండిబోయన బాను వెంకట్ తెలిపారు.

## ఘనంగా సుదర్శన హెూమంలు



గరుగుబిల్లిఅక్టోబర్ 15మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ఆదివారంసుదర్శనహెూమములు కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొని సుదర్శన హెూమములు జరిపించుకు న్నారు. ఈమేరకుఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, తదితరపూజాకార్యక్రమాలనునిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో సుదర్శన హెూమములు కార్యక్రమంను వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞ యాగ కర్త అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్ఠాపకులు ఎస్.వి ఎల్.ఎన్.శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో అర్చకులు సత్తె.నరసింహాచార్యులు ఆధ్వర్యంలో సుదర్శన హెూమంలుకార్యక్రమమును నిర్వాహిం చామని కమిటీ సభ్యులు తెలిపారు.అదే విధము గాపార్వతి పురంమన్యంజిల్లా నుంచి పలు ప్రాంతాలకు చెందిన భక్తులు హెూమము కార్యక్రమంలోఅధికసంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదమునుఅందజేశారు.

# రహదారి భద్రత పై అవగాహన




అచ్యుతాపురం అక్టోబర్ 15 మేజర్ న్యూస్..విజయ వాహినీ టాటా ఎసిన్ పెయింట్స్ వారి ఆధ్వర్యంలో దిబ్బపాలెంలో భాగస్వామ్య పద్దతుల మీద అవగాహన సదస్సులు అచ్యుత పురం మండలం దిబ్బా పాలెంలో డ్వాక్ర మహిళలకు అనారోగ్యం తొ వున్న పూరుని ఆరోగ్య కరంగా మార్చడానికి ముఖ్యమైన 6 పద్దతులు 1 పరిసరాలు పరిశుభ్రత 2 హాస్పటలుకి వెళ్లి మందులు వాడాలి 3 స్వామిలి లొ మదర్ కేర్ తీసు కోవాలి 4. పిల్లలకు టీకాలు వేయించు కోవాలి 5 జెండా రంగు ఆహారాలు అన్నం ఆకు కాయగూరలు పండ్లు పసుపు నారింజ రంగు తినాలి 6 ఫాస్ట్ ఫుడ్ తినకూడదు అని ఒక వంతెన కదుతూ పోషణ సఖి జి. రమణ కుమారి వివరించారు. అలాగే కొన్ని సమస్య ల పై అవగాహన కల్పించే కార్డులను రక్తహినత ఫాస్ట్ ఫుడ్ నులిపురుగులు 15 రకాల సమస్యలు మొదలగు సమస్యలకు నివారణ గురించి కూడా వివరించడం జరిగింది . :రోడ్డు భద్రతా పై ర్యాలీ : చిన్న వయస్సులోనే పిల్లలకు బైక్ కొనివ్వడం హెల్మెట్ లేకుండా ప్రయాణించడం మంచిది కాదని కూడా డ్వాకా సి సి ఎఫ్ జి ఓ తెలియ జేశారు. అలాగే డ్వాక్రా మహిళలకు సమావేశాలు గురించి అన్నీ విషయాలు తెలియ జేశారు. ఇలా అనీ విషయాలు తెలియ జేసినందుకు ఎస్ టు పోషణ ప్రొజెక్ట్ వారికి గ్రామంలో మహిళలు ధన్యవాదాలు తెలియ జేశారు.ఈ సమావేశానికి డ్వాక్రా సి సి జి.కొండబాబు ఎఫ్ జి ఓ గంగ భావాని,విఒఎ రమ అంగన్వాడీ వర్కర్స్ ఎస్ వరలక్ష్మి రత్నం పోషణ సఖి రమణకుమారి,వి.సత్యవతి,పి.లక్ష్మి, డ్వాక్రా సంఘ మహిళలు హాజరయ్యారు.

అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా నివాళులర్పించిన

## జనసేన వీర మహిళ మోటూరు శ్రీ వేణి



అచ్యుతాపురం అక్టోబర్ 15 మేజర్ న్యూస్: భారతరత్న మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎ పి జె అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జనసేన పార్టీ మహిళ నాయకురాలు మోటూరు శ్రీ వేణి నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అబ్దుల్ కలాం నిరుపేద ముస్లిం కుటుంబంలో పుట్టి భారతదేశ అత్యున్నత పదవి అయిన రాష్ట్రపతి వరకు ఎదిగి ఎందరో భారతీయులకు ఆదర్శంగా నిలిచారు. ఆయన యువతకు ఇచ్చిన సందేశం కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి నేటి యువత అబ్దుల్ కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆమె అన్నారు .నేడు భారతదేశ రక్షణ రంగంలో ఆయన చేసిన కృషి వల్ల అత్యాధునికమైన యుద్ధ విమానాలు కూడా తయారు చేసుకోగలిగామని ఆమె అన్నారు. భారత ప్రభుత్వం అబ్దుల్ కలాం జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో ముద్రించినట్లయితే వాటి నుండి యువత స్ఫూర్తిని పొందుతారని ఆమె అన్నారు.

## 74 వ వార్డులో దుర్గాదేవి శరన్నవరాత్రుల ప్రారంభం



గాజువాక అక్టోబర్ 15, మేజర్‌న్యూస్ : దుర్గా దేవి నవరాత్రులు సంబరాలు 74 వ వార్డులో కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి పాల్గొని పలుచోట్ల ఘనంగా ప్రారంభించారు. వార్డులో నెలకొల్పిన దుర్గాదేవి మండపాలకు వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి దయాల్ నగర్ టీ ఐ సి పాయింట్ లో ముందుగా పూజలు జరిపించారు. వంశీ రెడ్డి మాట్లాడుతూ దుర్గా దేవి ఆశీస్సులు 74 వ వార్డు ప్రజలందరి పైన ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ప్రతి ఒక్కరు కూడా ఈ దుర్గాదేవి నవరాత్రులు సక్రమంగా జరుపుకోవాలని ఆ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా అందరికీ ఉండాలని సుఖసంతోషాలతో ప్రజలందరూ కూడా ఎల్లవేళలా ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ఈ తొమ్మిది రోజులు హెూమాలు అన్నసంతర్పణలు ఆ తల్లికి పూజలు సక్రమంగా జరపాలని అలాగే ప్రతి ఒక్కరు కూడా చట్టాన్ని గౌరవించి ఆలు పెట్టిన నిబంధనలకు అనుగుణంగా ఉండాలని ఏ ఒక్కరు కూడా ప్రభుత్వం పెట్టిన నిబంధనలకు వ్యతిరేకం కాకూడదని ప్రభుత్వానికి మన సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ వై నాయుడు, దుర్గ రెడ్డి, నర్సీపట్నం నాయుడు, తిరుపతి,వాసు, వెంకటి, జనార్ధన, గణేష్, రవి, ధనుంజయ్ , అశ్విన్ , రమణ,మహిళలు, అధిక సంఖ్యలో భవాని భక్తులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం చెట్లు నాటుదాం

## 81వ వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మీ సౌజన్య

అనకాపల్లి, అక్టోబర్ 15, మేజర్ న్యూస్: పర్యావరణ పరిరక్షణ కోసం చెట్లు నాటుదాం అని 81 వ వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మీ సౌజన్య అన్నారు. స్థానిక జగన్నాథ స్వామి దేవస్థానం ప్రాంగణంలో ఆదివారం గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. తొలుత భారతరత్న అవార్డు గ్రహీత, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అంతకుముందు పర్యావరణ పరిరక్షణ కాపాడలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం 81 వ వార్డు కార్పొరేటర్ సౌజన్య మాట్లాడుతూ గ్రీన్ క్లబ్ సేవలు ప్రశంసనీయమన్నారు. వాతావరణంలో మార్పుల వలన ఉష్ణతాపం పెరిగి సీజన్లు తారుమారవుతున్నాయన్నారు ఇలాంటి పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణకు అందరూ నడుం బిగించాలని అన్నారు. జగన్నాథ్ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ దాడి ఈశ్వరరావు మాట్లాడుతూ ప్రకృతి జీవన శైలి తదితర అంశాలపై ప్రభావం చూపుతుందన్నారు. ప్రకృతి పరిరక్షణకు అందరూ బాధ్యతగా మెలగాలన్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, వృక్షమిత్ర, గ్రీన్ క్లబ్ వ్యవస్థాపకులు కొణతాల ఫణి భూషణ్ శ్రీధర్ మాస్టర్ మాట్లాడుతూ ప్రకృతి చేసే హని అత్యధికమన్నారు. అందువల్లే



ఉష్ణోగ్రత సమతుల్యం లేదన్నారు. ఇలాంటి పరిస్థితులలో అందరూ బాధ్యతగా మొక్కలు నాటాలన్నారు. జగన్నాథ స్వామి ఆలయ ప్రాంగణంలో పనస, బాదం, సీమ బాదం, నాగమల్లి, మందార తదితర ఇరవై రకాల మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీలా రాంబాబు, కాండ్రేగుల సత్యనారాయణ (ఎస్ఎఫ్ఐ), కాండ్రేగుల వెంకట సాంబశివరావు (సాంబ), బీరా వినోద్ కుమార్, పెంటకోట ఉమామహేశ్వరరావు, రెయిన్ బో యూత్ అధ్యక్షుడు సంతోష్ కుమార్ ,మాణిక్యం, ఆనంద్, నయిశెట్టి సత్తిబాబు, బేతాళం శేష సాయి, ఎల్లపు సూరి అప్పారావు, గంట్ల కృష్ణ, అనకాపల్లి రూఫ్ గార్డెనింగ్ సభ్యులు ఆశాలత, నీలవేణి, డాక్టర్ అనిత, రంజిత, శైలజ అధిక సంఖ్యలో గ్రీన్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పార్వతీ మాతకు కుంకుమ పూజలు



వి మాడుగుల అక్టోబర్ 15, మేజర్ న్యూస్: ఎంకోడూరు గ్రామంలో శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలోని శ్రీ పార్వతీ మాత అమ్మవారికి శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా ఆదివారం ఉదయం కలశ స్థాపన చేసి సహస్రనామాలతో కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ఈ శరన్నవరాత్రి తొమ్మిది రోజులు ఉదయం సాయంత్రం కూడా సహస్రనామాలతో కుంకుమ పూజలు , మహా నివేదన వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనే వారు కోరారు.

## జనసేన పార్టీ సభ్యత్వ కిట్లును పంపిణీ

### సుందరపు విజయ్ కుమార్



అచ్యుతాపురం అక్టోబర్ 15 మేజర్ న్యూస్..జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ సుందరపు విజయ్ కుమార్ గారు ఉదయం మునగపాక మండల పార్టీ కార్యాలయం నందు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్లును పార్టీ కార్యాలయంలో మండల నాయకులు క్రియాశీలక వాలంటీర్లు తో కలిసి జన సైనికులకు కిట్లును పంపిణి చేశారు తరువాత అచ్యుతాపురం గాజువాక లైన్ నందు అత్యాధ్మునిక పరికరాలతో నూతనంగా నిర్మించినటువంటి పవన్ సాయి హాస్పటల్లో తమ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు అనంతరం పూడిమడక లైన్ నందు దసరా నవరాత్రులలో భాగంగా ట్రెండ్స్ షాపింగ్ మాల్ పక్కన ప్రతిష్టించినటువంటి దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమాలలో జనసేన పార్టీ ముఖ్య నాయకులు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా దుర్గాదేవి శరన్నవరాత్రులు ప్రారంభం



అచ్యుతాపురం, అక్టోబర్ 15, మేజర్ న్యూస్: మండలపరిధిలోని ఆయాగ్రామాల్లో శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రిఉత్సవాలు ఘనంగాప్రారంభ మయ్యాయి. ఈసందర్భంగా విగ్నేశ్వర పూజ మండపారాధన తదితర పూజ కార్యక్రమాలునిర్వహించిన అనంతరం అమ్మవారి విగ్రహాలనుప్రతిష్టించారు. మండలపరిధిలో జగన్నాధపురం, మెసయ్యపేట, హరిపాలెం, పెదపాడు, తిమ్మరాజు పేట, పూడిమడక, నాగవరం, అచ్చుతాపురం, కోండకర్ల, మడుతూరు తదితర గ్రామా ల్లోదుర్గాదేవిశరన్నవరాత్రి ఉత్సవాలుఘనంగా ప్రారంభమయ్యాయి. దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభ సందర్భంగాభక్తులు అధిక సంఖ్యలోపాల్గొనిప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గాదేవిశరన్నవరాత్రి ఉత్సవాలుసందర్భంగాపలు గ్రామాల్లో భక్తులు అధిక సంఖ్యలో భవాని మాలలువేశారు. దుర్గదేవి నవరాత్రులులో బావాని మాల ధరించిన భక్తులుకు మెసయ్యపేట దుర్గా అలయం వద్ద జగన్నాధపురంలో బావాని మాల ధరించిన వారికి ఈ తొమ్మిది రోజులు అన్న సంతర్పణ కార్యక్రమం జరుగుతుందిని తెలిపారు.

## రిటైర్డ్ డీఎస్పీ యేగిరెడ్డి సూర్యనారాయణ మృతి నేడు అంత్యక్రియలు



విశాఖపట్నం, అక్టోబర్ 15, మేజర్ న్యూస్: రిటైర్డ్ డీఎస్పీ యేగిరెడ్డి సూర్యనారాయణ (75) మృతి చెందారు. ఆయన స్వస్థలం బాడంగి మండలం తెంటువలస. 1976వ బ్యాచ్‌కు చెందిన ఆయన గోపాలపట్నం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా తొలిపోస్టు నిర్వహించారు. డీఎస్పీగా పాడేరులో రిట్మైరయ్యారు. సూర్యనారాయణకు ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులున్నారు. మారికవలసలోని ఆయన స్వగృహం విశ్వనాథ్ ఎవెన్యూ నుంచి ఈ నెల 16న ఉదయం 8గంటలకు సూర్యనారాయణ అంతిమ యాత్ర నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

## వికలాంగుల ఆశ్రమ పాఠశాలల్లో అంతర్జాతీయ చేతులు పరిశుభ్రత దినోత్సవం



అచ్యుతాపురం అక్టోబర్ 15 మేజర్ న్యూస్.. మండల వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నడుపుచున్న వికలాంగుల ఆశ్రమ నందు అంతర్జాతీయ చేతుల పరిశుభ్రత దినోత్సవం అచ్యుతాపురం మండలం ఈవో ఆర్డీవో శ్రీరామ నాయుడు గారు కార్యక్రమాన్ని ప్రారంభించి చేతులు పరిశుభ్రత ఏ విధంగా చేసుకోవాలో దివ్యాంగులు విద్యార్థులు మరియు అనాధ విద్యార్థులకు చేయించి చూపిచ్చుట జరిగింది ఆ కార్యక్రమంలో చేతులు పరిశుభ్రత చేసుకోకపోతే మురికి నోటి ద్వారాగా వెళ్లి అనారోగ్యానికి గురి అవుతారని అవగాహన కల్పించడం అయినది ఈ కార్యక్రమంలో చోడపిల్లి పంచాయతీ సెక్రెటరీ చంద్రశేఖర్ , మడుటూరు పంచాయతీ సెక్రెటరీ ఈశ్వరరావు దివ్యాంగుల విద్యార్థులకు మాట్లాడుతూ అవగాహన కల్పించడమైనది అలాగే రాష్ట్రపతి అవార్డు గ్రహీత పి.ఎస్. టి పట్నాయక్ ఐ.వి.ఏ పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పి శ్రీను మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడమైనది

## ఘనంగాఅబ్దుల్ కలాం జయంతివేడుకలు



గరుగుబిల్లి అక్టోబర్ 15 మేజర్ న్యూస్: భారతమాజీరాష్ట్రపతి ఏపీజేఅబ్దుల్ కలాంజయంతి వేడుకలను మండలపరిధిలోని నాగూరు గ్రామంలోఆదివారం ఘనం గా నిర్వహించారు. ఈసందర్భంగానా గూరుగ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్నఏపీజే అబ్దుల్ కలాం విగ్రహంక శ్రీఅక్కేన. సత్యనారాయ ణనాయుడుచారిటబుల్ ట్రస్టఅధ్య క్షులు అక్కేన. మధు సూదనరావుపూలమాలలువేసిఘనంగా నివాళులర్పించారు. అనంతరంఆయన మాట్లాడుతూభారత అనుపితామహుడు మానవతావాది ఏపీజేఅబ్దుల్ కలాంఅనిపేర్కొన్నారు. రాష్ట్రపతిగా కలాం చూపిన హుందాతనంప్రతిభారతీయుల మనసులోచెరగనిముద్ర వేసిందన్నారు. కలాంకురెండవ దఫాభారతఅధ్యక్షులుగా ఉండేఅవకాశం దక్కినప్పటికితనకి ఎంతో ఇష్టమైన టీచింగ్ వృత్తికోసంఆఅవకాశా న్నివదులుకు న్నారన్నారు. అబ్దుల్ కలాంతుదిశ్వాసవిడిచేవరకు అతి సాధారణమైన జీవితాన్ని గడిపారన్నారు. ఈకార్యక్రమంలోపలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## దసరా సెలవులులో విద్యార్థులుకు గ్రంథాలయంలో శిక్షణ శిబిరాలు



అచ్యుతాపురం అక్టోబర్ 15 మేజర్ న్యూస్..అచ్యుతపురంశాఖా గ్రంథాలయంలో. దసరా సెలవల సందర్భముగాశిక్షణ శిబిరానికి హాజరైన విద్యార్థులకు. నీతి కథలు చెప్తున్న విద్యార్థి .ఈ కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థులు కూడా హాజరయ్యారు .అనంతరం వారికి స్వీట్లు కూడా పంచడం అయినదిస్థానిక లైబ్రరీ కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమం ఈనెల 24వ తేదీ వరకు కూడా ప్రతిరోజు విద్యార్థిని విద్యార్థులచే శిక్షణా తరగతులు నిర్వహించబడును అని ఆయన వివరించారు

## పవన్ సాయి హాస్పిటల్ను ప్రారంభం

### ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు




అచ్యుతాపురం అక్టోబర్ 15 మేజర్ న్యూస్. అచ్చుతాపురం జంక్షన్ గాజువాక రోడ్డు సంత మార్కెట్ నందు నూతనంగా ఏర్పాటుచేసిన పవన్ సాయి హాస్పిటల్ ను ఆదివారం ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు యు.వి రామమూర్తి రాజు (కన్నబాబు) మరియు మాజీ డిసిసిబి చైర్మన్ యు. సుకుమార్ వర్మ (తేజ) గారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు ఎమ్మెల్యే మరియు తేజ తో హాస్పిటల్ యాజమాన్యం వారు మాట్లాడుతూ ఐసీయూ, ఎమర్జెన్సీ, ఆపరేషన్ థియేటర్, ప్రైమరీ మరియు ల్యాబ్ తోపాటు 24/7 వైద్యులు అందుబాటులో ఉంటారని అత్యాధునిక వైద్య పరికరాలతో హాస్పిటల్లో ఏర్పాటు చేశామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అచ్చుతాపురం మండలం ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ఆసుపత్రి యాజమాన్యం వారు పాల్గొన్నారు..

# గిరిజనులకు తప్పని డోలి కష్టాలు

**-రహదారి సౌకర్యం లేకపోవడంతో గిరి పుత్రులు ఇబ్బందులు**

**-వైద్యం కోసం నానా అవస్థలు పడుతున్న గిరిజనులు**

మెలియాపుట్టి అక్టోబర్ 15(మేజర్న్యూస్)గిరి పుత్రుల కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నామని గిరిజనుల సహకార సంస్థలు వారికోసం పనిచేస్తున్నాయని పాలకలో గిరిజన పట్ల మాటల్లో ప్రేమను వలకబోస్తున్నారు కానీ గిరిజనుల పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని శాస్త్ర స్థాయిలో గిరిజనుల గోడు వినే నాధుడు కరువయ్యాడు. వారి కష్టాలను తీర్చే కన్యలను తుడిచే నాయకులు లేరని అడుగడుగునా అసౌకర్యాలతో ఇబ్బందులతో పడరాని పాట్లు పడుతున్న గిరిజన ఆవేదంలో అందుకు నిదర్శ నమే ఈ సంఘటన శ్రీకాకుళం జిల్లా మెలియా పుట్టి మండలం కొండపై ఉన్న గిరిజన గ్రామమైన కేరాసింగి



గ్రామంలో గొడ్డూరు తనూజ(21)కు పురుటి నొప్పులు రావడంతో మొదటి కాన్పు కోసం గ్రామస్తులు డోలి సహాయంతో చాలా దూరం వరకు మోసుకొని తీసుకువచ్చారు. అత్య వసర సమయంలో గ్రామానికి వాహనాలు కూడా రాలేని పరిస్థితి ఆ గ్రామానిది. 108 వాహనానికి వారు సంప్రదిస్తే కొండ కింది భాగంలో కొంత వరకు మాత్రమే వచ్చే పరిస్థితి.అంతవరకు వీళ్ళకు డోలి తప్ప వేరే మార్గమేలేదు. అక్కడ నుండి 108 సహాయంతో మెలియాపుట్టి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అధికారులు రోడ్లు సాంక్షన్ అయ్యాయని చెప్పడమే తప్ప రోడ్లు పూర్తి చేయడం లేదని మా గిరిజనులకు ఈ డోలి కష్టాలు తప్పడం లేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మా గిరిజన గ్రామాలకు రోడ్లు త్వరితగతిన వేయాల్సిందిగా వారు కోరారు.

## దుర్గమ్మ గుడిలో భవాని భక్తులు దీక్షలు



పోలాకి మేజర్ న్యూస్ : దసరా మహోత్సవాలు పురస్కరించుకొని పోలాకి దుర్గమ్మ ఆలయంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా భవాని భక్తులుకు ఆలయ ధర్మకర్త టంకాల శ్రీరాములు గురుభవాని 40 మంది భవానీలకు మాలలు వేసి దీక్షలు నిర్వహిస్తున్నట్లు గురు భవాని తెలిపారు. అలాగే తొమ్మిది రోజులపాటు సాయంకాల సమయంలో వివిధ గ్రామ ప్రాంతాల నుండి తొమ్మిది రోజులపాటు భజన కార్యక్రమంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు ఏవన్మంది తల్లిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు తీసుకొని తల్లి ఆశీస్సులు పొందాలని కోరారు.

## ధర్మ లక్ష్మీపురంలో బాబుతో మేము



సారవకోట,అక్టోబర్15(మేజర్న్యూస్)శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం సారవకోట మండలం ధర్మలక్ష్మీపురం గ్రామంలో ఈరోజు మండల తెలుగుయువత అధ్యక్షుడు దువ్వారి జయరాం ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా బాబుతో నేను కార్యక్రమంలో పాల్గొన్న సారవకోట మండల తెలుగుదేశం పార్టీ రథసారథి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ కమిటీ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్ గా ఈ సందర్భంగా తేజ్ కుమార్ ప్రజలకు బాబు గారి అక్రమ అరెస్టు గురించి వివరించి ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్ ఛార్జ్ సురవరపు తిరుపతిరావు, సారవకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ యూనిట్ ఇన్ ఛార్జ్ కోన వెంకటేష్ మరియు సారవకోట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదలకై ప్రత్యేకపూజలో ఎంపీ రామ్మోహన్



శ్రీకాకుళం,అక్టోబర్15(మేజర్న్యూస్):ఆమదాలవలస నియోజకవర్గం పొందూరు మండలం గారపేట-కృష్ణాపురం పంచాయతీలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్ నకు నిరసనగా నిర్వహించిన ప్రత్యేక పూజలలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూన రవికుమార్ మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. చంద్రబాబు నాయుడు తన నిర్దోషత్వాన్ని నిరూపించుకొని కడిగిన ముత్యముల బయటికి వస్తారని, కుట్రపూరిత కేసులు న్యాయస్థానాల్లో నిలబడవని ఎంపీ రామ్మోహన్ నాయుడు అన్నారు.

# జంట మరణాలకు న్యాయం జరిగే వరకూ పోరాటం

**కళింగవైశ్య సంఘ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బోయిన గోవిందరాజు**

నరసన్నపేట అక్టోబర్ 15 (మేజర్ న్యూస్): నరసన్నపేట పట్టణంలో ఇటీవల అనుమానాస్పదముగా అత్తవారింట మారుతీ నగర్ ఒకటి వీధిలో మృతి చెందిన నవ్య, కుమార్తె మరణాన్ని తట్టుకోలేక చెరువులో శవమై తేలిన నవ్య తండ్రి నారాయణ శెట్టి గోవిందరావు కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన టిడిపి కళింగ వైశ్య సాధికారిక సమితి సభ్యులు.జరిగిన సంఘటనలు దురదృష్టకరమని, కుటుంబ సభ్యులను కోల్పోయిన లోటు పూడ్చలేనిదని,చట్టపరంగా దోషులకు శిక్ష పడేంత వరకు,



కుటుంబ సభ్యులకు,నవ్య కుమారుడికి న్యాయం జరిగేంత వరకు పార్టీ పరంగా,కళింగ వైశ్య సంఘం పరంగా అండగా ఉంటామని కళింగ వైశ్య రాష్ట్ర గౌరవాధ్యక్షులు,టీడీపీ కళింగ వైశ్య సాధికారిక సమితి రాష్ట్ర కన్వీనర్ భోయిన గోవిందరాజులు బాధిత కుటుంబానికి ధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో సాధికారిక సమితి జిల్లా కన్వీనర్లు, రాష్ట్ర డైరెక్టర్లు, సాధికారిక సమితి సభ్యులు,స్థానిక కళింగ వైశ్య సంఘ ప్రముఖులు పాల్గొన్నారు.

## నేచర్ సేవ్ సొసైటీ ఆధ్వర్యంలో" బీచ్‌లో వ్యర్థాల సేకరణ"




పోలాకి,అక్టోబర్15(మేజర్న్యూస్):ప్రముఖ స్వచ్ఛంద సంస్థ "నేచర్ సేవ్ సొసైటీ " ఆధ్వర్యంలో పోలాకి మండలం గుప్పిడిపేటబంగాళాఖాతం సముద్ర తీరప్రాంతంలోవ్యర్ధాలసేకరణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. సుమారు రెండు కిలోమీటర్లు మేరలో సముద్ర తీర ప్రాంతానంతటిని తిరిగి వ్యర్ధాలను సేకరించి వాటిని అగ్నికి హోహుతి చేశారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు లుకలాపు రంజిత్ కుమార్ మాట్లాడుతూ సముద్ర తీరంలో ప్లాస్టిక్ వంటి వ్యర్ధాలు కలవకుండా కాపాడాలని,పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు తంగి కృష్ణ ,కోరుకొండ శాంతారావు , మామిడి విష్ణు, మల్లేసు , గ్రామస్తులు దినేష్ ,కొర్లయ్య పాల్గొన్నారు .

## ఎమ్మెల్సీ విక్రాంత్‌ను అభిందించిన కొత్తూరు నేతలు



కొత్తూరు అక్టోబర్ 15(మేజర్ న్యూస్ ) ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ ను పాలకొండ తన నివాసంలోఎమ్మెల్యే రెడ్డి శాంతి అనుచరులు కలసి అభిందించారు.విక్రాంత్‌కు శాసన మండలి విప్‌పదవికి ముఖ్యమంత్రి ఎంపిక చేసిన తరువాతకొత్తూరు వైసీపీ నేతలు కలసి అభిందించారు. విక్రాంత్ ను కలసిన వారిలో వైసీపీ జిల్లా కార్యదర్శిబూర్లె శ్రీనివాసరావు, కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులుచింతాడ సూర్యనారాయణ,లోతుగెడ్డ తిరుపతిరావుసర్పంచ్‌లు పెదకోట సాదుబాబు, యర్లంకి ధర్మారావు, వంబరవెల్లి సూర్యనారాయణ, తదితరులు ఉన్నారు.

## సత్య సాయి అఖండ నామ సంకీర్తన

నరసన్నపేట అక్టోబర్ 15 (మేజర్ న్యూస్): నరసన్నపేట పట్టణంలోని మారుతి నగర్ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో భగవాన్ సత్యసాయి 98వ జన్మదిన వేడుకల్లో భాగంగా ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి 98 గంటల సత్యసాయి నామ సంకీర్తన భజన కార్యక్రమాన్ని లోక కళ్యాణార్థం మారుతీ నగర్ లోని సత్యసాయి సేవా సమితి మందిరమునందు నిర్వహిస్తున్నారు. ఈ భజన కార్యక్రమం



98 గంటల అనంతరం పూర్ణ ఆహుతితో ముగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ అఖండ నామ సంకీర్తన భజన కార్యక్రమాన్ని నరసన్నపేట జోనల్ కన్వీనర్ వి.వి.ఎస్. ఎన్. మూర్తి, జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మందిర కన్వీనర్ ఎమ్. ఎల్ . నాయుడు, అనాదిగుప్త, లలితమ్మ,అమ్మాయమ్మ,అప్పలస్వామి,తర్ర చిన్న జగ్గు నాయుడు, నాగేశ్వర రావు, గోపాల రావు, మారుతీ నగర్ సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## "న్యాయానికి సంకెళ్లు" కార్యక్రమంలో బగ్గు

నరసన్నపేట,అక్టోబర్15(మేజర్న్యూస్): రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగు దేశం అధ్యక్షులుచంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా, రాజమహేంద్రవరంలో నిర్వహించిన 'న్యాయానికి సంకెళ్లు' కార్యక్రమంలో నారా భువనేశ్వరి , టిడిపి నేతలతో పాటు కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్న నరసన్నపేట మాజీ శాసన సభ్యులు,ఇంచార్జ్ బగ్గు రమణమూర్తి-సుగుణమ్మ.



## ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం జయంతి

సంతబొమ్మాళి, అక్టోబర్ 15, (మేజర్ న్యూస్):సంతబొమ్మాళి శాఖా గ్రంధాలయంలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 92 వ జయంతి ఉత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ముందుగా కలాం చిత్రపటానికి లైబ్రరీయన్ కె.రామకృష్ణ పూల మాల వేసి నివాళులు అర్పిం చారు. దసరా సెలవు లలో విద్యార్థులకు శిక్షణా తరగతు లలో భాగంగా నీతి కథలు చదివించారు. ఈ కార్యక్రమం లో 18 విద్యార్థులు పాల్గొన్నారు.



## బోరుభద్రలో నవరాత్రులు ఉత్సవాలు

సంతబొమ్మాళి, అక్టోబర్ 15, (మేజర్ న్యూస్):బోరుభద్ర గ్రామంలో శ్రీ దుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఇంద్ర కీలాద్రీ లో దుర్గమ్మ దగ్గర పూజలందుకున్న పాదుకలు ప్రజల దర్శనం కోసం గ్రామంలోని వీధుల్లో ఆదివారం ఊరేగించారు.దేవి నవరాత్రుల్లో భక్తుల పూజలందుకొని చివరి రోజున వేలం నిర్వహించడం జరుగుతుందని గురు భవాని సత్యం తెలిపారు. 24 మంది భవాని ల ఆధ్వర్యంలో తొమ్మిది రోజులు వైభవంగా పూజలు జరుగుతాయని తెలిపారు.



### శ్రీనీలమణి దుర్గా అమ్మవారి ఆలయంలో

# ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాలు,ధర్మ ప్రచార వారోత్సవాలు

పాతపట్నం,మేజర్‌న్యూస్:అక్టోబర్15:ధర్మ ప్రచార వారోత్సవాలు పురస్కరించుకొని ఉత్కలాంధ్ర ఆరాధ్య దైవం పిలిస్తే పలికే తల్లి శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి ఆలయం లో శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పాత పట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు.ముందుగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి కి ఈ ఓ టి.వాసుదేవరావు,ఆలయ కమిటీ చైర్మన్ నూలు ఈశ్వరరావు ల తో పాటు ఆలయ కమిటీ సభ్యులు మంగళ వాద్యాలు తో ఆహ్వానం పలికారు.అనంతరం అమ్మవారి యాగ శాలలో కలశ స్థాపన చేసి విగ్నేశ్వర పూజ, దేవీ పుణ్యారోహణం, దీక్షా దారు ణం, అఖండ దీపస్థాపన, ధ్వజారోహణం కార్యక్రమాలు ఆలయ అర్చకులు బ్రహ్మ శ్రీ గానుగుల సంతోష్ కుమార్ ఆచార్యులు చే నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లా డుతూ ఎంతో పేరు ప్రఖ్యాతులు గాంచిన మరెంతో వైశిష్టత గల చల్లని తల్లి మన పాతపట్నం లో వెలసినందుకు ఈ ప్రాంత ప్రజ లం ఎంతో అదృష్ట వంతులమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎ ఎం సి చైర్మన్ కొండాల అర్జునారావు, వాణిజ్య విభాగ రాష్ట్ర డైరెక్టర్ ఎరుకోల వెంకటరమణ,ఆలయ కమిటీ సభ్యులు పడ్డ నేతాజీ, సవిరిగాన కృష్ణారావు, దువ్వూరి వాసుదేవరావు,కంతుభుక్త బిందేశ్వరి, వైసీపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోకవలస రాము, కర్రి లక్ష్మీనారాయణ,పణుకు మోహన్ రావు, సిహెచ్ సి డైరెక్టర్ మజ్జి వరదరాజు, పెద్దింటి తిరుపతిరావు, తూర్పు కాపు సంఘ జిల్లా నాయకులు టంకాల సుధాకర్ లతో పాటు గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.





# బాబుకు ఏమి జరిగినా సీఎందే బాధ్యత



**కలమట వెంకటరమణమూర్తి**

మెలియాపుట్టి అక్టోబర్ 15(మేజర్ న్యూస్)బాబుకి ఏమైనా జరిగిన సీఎం దే బాధ్యత అని పాతపట్నం నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త కలమట వెంకటరమణమూర్తి అన్నారు. ఆదివారం మండలంలోని అతి ఎత్తైన కొండ ప్రాంతమైన కేరాసింగి మరియు గూడ గ్రామలలోని కరపత్రాలు పంపిణీ చేస్తూ "బాబుతో నేను" అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం ప్రజలకు నవరత్నాలతో మభ్యపెడుతున్నారని వివరించారు. అంతేకాకుండా టిడిపి జాతీయ అధినేత నారా చంద్రబాబు నాయుడు పై కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే అక్రమ కేసులు బనాయించారని ప్రజలకు తెలిపారు. ప్రభుత్వం అలసత్వం ప్రదర్శనతోనే తమ అధ్యక్షుడు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనకు ఏమైనా జరిగితే సీఎం జగన్ దే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు భాస్కర్ గౌడ్, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఉర్లాన వసంత్, తెలుగు యువత అధ్యక్షుడు బస్వ పరమేశ్వర రెడ్డి, పడాల శ్రీను, సిరిపురం వెంకట్రావు, కదంబాల పైడిరాజు, చక్రి, మాలతి శ్రీధర్, రవ్వల గణపతి, గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేటలో "న్యాయానికి సంకెళ్లు" నిరసన

నరసన్నపేట అక్టోబర్ 15 (మేజర్ న్యూస్ )నరసన్నపేట పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా "న్యాయానికి సంకెళ్ళు " కార్యక్రమంలో నిరసన తెలియజేస్తున్న నరసన్నపేట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీకొత్తమ్మతల్లి జాతర ఏర్పాట్లు పరిశీలించిన ప్రసాద్‌బాబు



కోటబొమ్మాళి, అక్టోబర్ 15 మేజర్ న్యూస్: ఈనెల17 నుండి 19 వరకు జరగనున్న శ్రీకొత్తమ్మతల్లి జాతర ఏర్పాట్లును సోంపేట దేవాదాయ శాఖ తణికీదారు ప్రసాదబాబు ఆదివారం పరిశీలించారు. దీనిలో భాగంగా కొత్తమ్మతల్లి ఆలయం వద్ద భక్తుల కోసం ఏర్పాటుచేసిన మౌలిక వసతులను, క్యూలైన్లు, టెంట్లు, తాగునీటి ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేసారు. ఆయనతో పాటుగా ఆలయ సిబ్బంది రామచంద్రరావు ఉన్నారు.

## చేతులు కడుక్కోండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి




కోటబొమ్మాళి, అక్టోబర్ 15 మేజర్ న్యూస్: ఆదివారం అంతర్జాతీయ హ్యాండ్ వాషింగ్ డే దినోత్సవం సందర్భంగా కోటబొమ్మాళిలో ఐకెపి వెలుగు సిబ్బంది అవగాహన ర్యాలీని నిర్వహించారు. దీనిలో భాగంగా ప్రతి ఒక్కరూ తరచూ చేతులు కడుక్కుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తద్వారా క్రిములు వైరస్ వారి నుండి మనల్ని మనం కాపాడుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎపిఎంకె.ఆము, సిసిలు బిర్లంగి రామక్రిష్ణ, పి.రామారావు, పలువురు సి ఎఫ్ లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పాత్రికేయునికి గాయాలు



సంతబొమ్మాళి,అక్టోబర్15,(మేజర్ న్యూస్): సంతబొమ్మాళి గ్రామానికి చెందిన పాత్రికేయుడు కొన్న రామారావు ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదం లో తీవ్ర గాయాలయ్యాయి. టెక్కలి మండలం జగన్నాధపురం - -కొల్లివలస ల మధ్య ద్విచక్ర వాహనంపై మెలియాపుట్టి వెళ్తున్న రామారావుకు ఎదురుగా వస్తున్న కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదం లో రామారావు కు తలపైన ఛాతి పైన బలమైన గాయాలు తగిలాయి. రోడ్డు పైన పడిఉన్న బాధితుని స్థానికలు హుటాహుటిన 108 వాహనంలో టెక్కలి జిల్లా ఆసుపత్రులకు తరలించారు. ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం ఆసుపత్రికి తరలించారు. దీనిపై టెక్కలి పోలీసులు కేసు నమోదు చేశారు.



నరసన్నపేట పట్టణంలో ఏర్పాటు చేసిన దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నెలకొల్పిన దుర్గామాత విగ్రహం.

## వినూత్న రీతిలో నిరసన తెలిపిన టిడిపి..

నక్కపల్లి: టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ త్వరగా జైలు నుంచి బెయిల్ మంజూరు చేయాలని తక్షణమే విడుదల చేయాలని కోరుతూ మండలంలోని అన్ని గ్రామంలో ఆదివారం రాత్రి టిడిపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు న్యాయానికి సంకెళ్లు వేయడం ధర్మమా ధర్మానికి సంకెళ్లు వేయడం న్యాయమా అంటూ చేతికి సంకెళ్లు కట్టుకొని టిడిపి కార్యకర్తలు ఇళ్లల్లో నుంచి బయటికి వచ్చి నిరసన తెలిపారు టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే, రాజకీయ వ్యవహారాల కమిటీ రాష్ట్ర సభ్యురాలు వంగలపూడి అనిత సారధ్యంలో మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో మండలంలోని అమలాపురం తో గొడ్డిచర్ల, వేంపాడు, దేవవరం, ఉద్దండపురం ఉపమాక గ్రామాలతో పాటు అన్ని గ్రామాల్లో ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు . సుప్రీంకోర్టులో వేసిన క్వాష్ పిటిషన్ని పరిగణలో తీసుకుని చంద్రబాబు మీద పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలని దేవదేవుని వేడుకొని సైకో పాలను పోవాలని నినాదాలు చేశారు. చంద్రబాబు నాయుడు అప్పటి ఉమ్మడి రాష్ట్రాన్ని ఇప్పటి కొత్త రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, అభివృద్ధిలో కానీ సంక్షేమ పథకాల్లో కానీ చంద్రబాబు నాయుడు ఎవరు సాటి రారని హుదుదు తుఫాన్ లో ఆయన చేసిన సేవ ఉత్తరాంధ్ర

### చంద్రబాబు త్వరగా బయటికి రావాలి...

జిల్లాల ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. చంద్రబాబు నాయుడు అంటే రాబోయే కాలానికి అనుగుణంగా ఆలోచన చేసే మహా నాయకుడని కొప్పిశెట్టి కొండబాబు, కురందాసు నూకరాజు, గింజల లక్ష్మణరావు, గోసల చిన్నతాతరావు, కుంచె మధు, అయినంపూడి అప్పలరాజు ,కొప్పిశెట్టి బుజ్జి, దేవర సత్యనారాయణ, వైబోయిన వెంకటరమణ తదితరులు అన్నారు. అన్యాయంగా చంద్రబాబు నాయుడు మీద కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలందరికీ ఇది అన్యాయమని తెలుసునని మీ అందరి ప్రార్ధన వల్ల చంద్రబాబు నాయుడు బయటికి వస్తారని అభిప్రాయపడ్డారు. ఈ అక్రమ అరెస్టు విషయంలో మేధావులు యువకులు, విద్యావంతులు చేయి చేయి కలిపి ముందడుగు వేయాలని ఈ రాష్ట్రాన్ని ఈ ముఖ్యమంత్రి నుంచి కాపాడుకునేందుకు చంద్రబాబుకు మద్దతుగా నడవాలని కొప్పిశెట్టి వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కొండ్ర కాసులు ,కొప్పిశెట్టి జగదీష్, అల్లాడ తాతారావు, పల్లా రాంబాబు, ఆకేటి శాంతి సత్యనారాయణ, పిక్కి గంగరాజు,ఏరిపిల్లి చిన్నబ్బాయి , సూరకాసుల గోవిందరావు,ఏరిపిల్లి అప్పలరాజు,వంక గోపి,. చింతకాయల సత్యం,రాకతి రాజు,గీసాల సతీష్,పారా కాసులు,. వంక తాతారావు, సూరకాసుల నూకరాజు, రావి సత్తిబాబు, ఏరిపిల్లి సత్తిబాబు., పారా



సత్యవతి,గరికిన నల్లమ్మ ,ఒరిసిల సింహాచలం ,తోలేటి శ్రీను, వాసు పళ్ళ నాగరాజు, దారబాల బుజ్జి తదితరులు ఉన్నారు.

## 12 వ వార్డు లో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి



ఆరిలోవ,అక్టోబర్15, మేజర్ న్యూస్ :భారతరత్న మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలు జీవీఎంసీ 12వ వార్డు కార్పొరేటర్ అక్క రమాని రోహిణి రామన్ ఆదేశాల మేరకు వార్డు వైసిపి సీనియర్ నాయకులు కన్నేటి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి. ఐ బాలరాజు, మహిళా నాయకురాలు రాజులమ్మ, చొక్కాకుల అర్జున్, విద్యార్థిని ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గమాతా బోనాలు



నక్కపల్లి: మండలంలోని ఎన్ నర్సాపురం గ్రామంలో ఆదివారం ఉదయం దుర్గాదేవి బోనాల పండుగ ఘనంగా జరిగింది.ముందుగా గురుభవానీలు దవరసింగి రాంబాబు,తంగెళ్ల నానాజీ అమ్మవారి ఘటానికి పూజలు చేశారు.అనంతరం ఆ గ్రామ గురుభవానీ లోవరాజు నేతృత్వంలో గ్రామ వీధుల్లో అమ్మవారి ఘటం, బోనాల ఊరేగింపు కన్నుల పండువగా జరిగింది.భవానీ దీక్షాపరుల శరణుఘోష తో అన్నివీధులలో బోనాల జాతర నేత్రపర్వంగా సాగింది.

## "అపుస్మా"స్కూల్ కు జ్యూరీ ఛాంపియన్ షిప్ అవార్డు

### రాష్ట్ర కోశాధికారి ఎం. వి రావుకు అవార్డు

ఆరిలోవ, అక్టోబరు15,మేజర్ న్యూస్ :న్యూఢిల్లీలో మారియట్ హెూటల్ శని వారంరాత్రి నేషనల్ ఎడ్యుకేషన్ వరల్డ్ వారు నిర్వహించిన ఇండియా స్కూల్స్ ర్యాంకింగ్స్ 2023-24 కు, నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్స్ అసోసియేషన్ (నిసా)ప్రెసిడెంట్ కుల భూషణ్శర్మచేతులమీదుగా "అప్పుస్మా" ప్రతిష్టాత్మక నేషనల్ జ్యూరీ అవార్డు 2023-24ను అప్పుస్మా రాష్ట అధ్యక్షులు ఉపాధ్యాయ ఎం.ఎల్.సి. ఎం.వి.రామ చంద్రారెడ్డి అందుకున్నారు. ఆయనతో పాటు బడ్జెట్ స్కూల్స్ ర్యాంకింగ్ లో వైజాగ్ ఆరిలోవ ప్రాంతంలోని భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నామినేట్ కావడం పట్ల పాఠశాల కరెస్పాండెంట్, "అపుస్మా" రాష్ట్ర కోశాధికారి ఎం. వి రావు అవార్డు తీసుకున్నారు. ఈ అవార్డుల ప్రధానోత్సవంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట ప్రతినిధులు పాల్గొన్నారు.




# సంకెళ్ళతో టిడిపి శ్రేణుల నిరసన



అరకులోయ, అక్టోబర్ 15, మేజర్ న్యూస్: అరకు లోయ నియోజకవర్గ కేంద్రంలో తెలుగు తమ్ముళు ,, అక్కాచెల్లెళ్ళు సంకెళ్లతో ఆదివారం రాత్రి నిరసన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు మాజీ మంత్రి, నియోజకవర్గ ఇన్చార్జి కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేఎ ట్టారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద టిడిపి నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు మానవ హారం గా ఏర్పడి చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని, అక్రమ అరెస్టును ఖండిం చాలని, వైసిపి నాయకులు రాజకీయ కక్షను విడనాడాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్ర మంలో మాజీ మంత్రి కిడారి. శ్రావణ్ కుమార్ తెలుగుదేశం పార్టీ నాయకులు శెట్టి. బాబురావు, పొద్దు. అమ్మన్న, కిల్లో. సాయిరాం, రమేష్, జోగులు, ఆనందరావు, అప్పలరాజు, శెట్టి. రాజు, దేవిడ్, లక్ష్మణ్, స్వామి, రామన్న, సుందర రావు, దయానిధి, శ్యామ్, బొంజు బాబు, సన్నీ బాబు, తిరుపతిరావు, కళావతి, నూకరత్నం, విజయకుమారి, సౌజన్య, రాధిక, న్యాయవాది రతన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



### రాముడు అంతటి వాడికే

## తప్పలేదు అరణ్యవాసం..

**తెదేపా నేత గండి రవి కుమార్**

సబ్బవరం అక్టోబర్ 15మేజర్ న్యూస్: రాముడు అంతటి వాడికే తప్పలేదు అరణ్యవాసం, అని తెదేపా నేత గండి రవి కుమార్ అన్నారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇచ్చిన పిలుపు మేరకు సబ్బవరం మండలంలోని మొగలి పురం లో న్యాయానికి సంకెళ్లు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో పాల్గొని గండి రవి మాట్లాడుతూ, ఇంజినీరింగ్ విద్యార్థులు కి నైపుణ్య శిక్షణ, లో అనుభవం కోసం వారికి ఉద్యోగ కల్పన కోసం చంద్రబాబు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా కొన్ని వేల మంది కి ఉద్యోగ అవకాశాలు కల్పించారు అని అలాంటి వ్యక్తి ని అన్యాయంగా జైల్లో పెట్టారని ఆవేదనను వ్యక్తం చేశారు. త్వరలోనే చంద్రబాబు కి బెయిల్ వస్తుందనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గండి రవి తో పాటు ఎంపీటీసీ తమరణ బంగారు నాయుడు, మాజీ సర్పంచి బైలపూడి సత్యం, ఉప సర్పంచి సిరపరపు వాసు, గ్రామ తెదేపా అధ్యక్షుడు అంగటి నాని, వార్డు మెంబెర్లు అప్పికొండ సత్యనారాయణ, తమరణ సత్యనారాయణ, సిరపరపు రాంబాబు, బైలపూడి దేముడు బాబు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గంతలు తొలగించి చూడమ్మా న్యాయదేవత

**న్యాయానికి సంకెళ్లు పడ్డాయమ్మ**

రావికమతం,అక్టోబర్15 మేజర్న్యూస్: తెలుగుదేశం పార్టీ ఇచ్చిన న్యాయానికి సంకెళ్లు కార్యక్రమం పిలుపుమేరకు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చేతులకు సంకెళ్లు వేసుకొని నిరసన తెలిపారు. ఆదివారం రాత్రి నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం కార్యకర్తలు మాట్లాడుతూ సు దీర్ఘ రాజకీయ జీవితంలో ఎటువంటి మచ్చలేని తమ నేత చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్ట్ చేసి జైలుకు పంపారమ్మ గంతలు తొలగించి ఒక్కసారి చూడమ్మా న్యాయదేవత నీ సమక్షంలోనే న్యాయానికి సంకెళ్లు వేశారమ్మ ఇక నువ్వు కల్పించుకొని న్యాయం చేయాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గెంజి మొది నాయుడు, పులగాయల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



# విశాఖ రాజధానిగా వద్దు, సేవ్ డెమోక్రసీ ఫోరమ్ తీర్మానం

**ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాల్సిన భాద్యత అందరిపై ఉంది -టీడీపీ యువనాయకులు ఆడారి కిషోర్ కుమార్ ప్రకటన**

**పాడేరులో దద్దరిల్లిన డెమోక్రసీ ఇన్ డేంజర్ రౌండ్ టేబుల్ మీట్**

**పాడేరు, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** లి ఇప్పడికే అభివృద్ధి చెందిన విశాఖ నగరాన్ని రాజధానిగా వద్దు అని డెమోక్రసీ ఇన్ డేంజర్ పేరిట రౌండ్ టేబిల్ సమావేశంలో ఏకవాక్య తీర్మానం చేసినట్టు తెలుగు దేశం పార్టీ యువనాయకులు ఆడారి కిషోర్ కుమార్ తెలిపారు. ఆదివారం అల్లూరి సీతా రామరాజు మన్యం జిల్లా పాడేరు లో సేవ్ డెమోక్రసీ ఫోరమ్ నిర్వహించిన ఈ సమావేశం లో తెలుగుదేశం, జనసేన, సిపిఐ, సిపిఎం, విద్యార్థి సంఘాలు, గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొనడం శుభపరిణామం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగున్నర ఏళ్లుగా ఆంధ్ర ప్రదేశం లో ప్రజాస్వామ్యం భూస్థాపితం అయినా నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా డెమోక్రసీ ఇన్ డేంజర్ పేరిట రౌండ్ టేబిల్ సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. గత 36 రోజులుగా అక్రమంగా కేసులు పెట్టి రాజమండ్రి జైల్లో పెట్టిన టీడీపీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడి ఆరోగ్యం క్షీణించడం పట్ల దేశ విదేశాల్లోని తెలుగు వాళ్ళందరూ ఎంతో ఆందోళన చెందుతున్నారన్నారు. విశాఖపట్నం, అనకాపల్లి ల్లో రెండు సమావేశాలు నిర్వహించామన్నారు.ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన భాద్యత ప్రతి ఒక్క ఆంధ్రునిపై ఉందని, వైకాపా చేస్తున్న ఒంటెద్దు పోకడల పై మండిపడ్డారు. దొంగే దొంగ అని ప్రచారం చేస్తున్న వైకాపాకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. డజన్ల కేసుల్లో దోషిగా ఉన్న వ్యక్తి ఏ ఒక్క కేసులోనైనా బెయిల్ రద్దు అయితే అతను నేరుగా జైలు కు వెళ్ళవలసిన



పరిస్థితిలో ఉన్నదన్నారు. కేంద్రం చేతిలో తన జీవితాన్ని పెట్టుకుని, నిర్దోషి అయినా ప్రతిపక్ష నాయకుణ్ణి అక్రమంగా జైల్లో పెట్టినందుకు రాష్ట్ర ప్రజలు వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కి రానున్న ఎన్నికల్లో గట్టిగా గుణపాఠం చెప్తారన్నారు. ఈ సమావేశంలో పాడేరు టీడీపీ ఇంచార్జి గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ఈ మాత్రం అభివృద్ధి చెందింది అన్నా. . టీడీపీ హయాంలోనేనన్నారు.కార్యక్రమం లో పాల్గొన్న ప్రతినిధులు, విద్యార్థులు సేవ్ డెమోక్రసీ నినాదాలు చేయడంతో ప్రాంగణం హోరెత్తిపోయింది.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మాజీ మంత్రి, టీడీపీ నాయకులూ మత్స్యరాన మణికుమారి, మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వంజంగి కాంతమ్మ, మాజీ ఎంపిపి బొర్రా ఉమారాణి, హెచ్ ఎం మన్యం జిల్లా అధ్యక్షులు జాన్ మాస్టర్ తదితరులు పాల్గొని మంచి సూచనలు చేశారు. .

## మానవీయత లోపించిన మత భావజాలం

**రావణుడే మహనీయుడు అంశంపై సభలో పలువురు స్పష్టం**





**విశాఖపట్నం అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** మనువాదంలో మానవీయత లోపించిందని అనేక హిందూ మత గ్రంథాలకు అది ప్రామాణికంగా ఉందని హేతువాద సంఘ నాయకుడు పెనుమత్స సుబ్బరాజు స్పష్టం చేశారు .నగరంలోని అంబేద్కర్ భవన్ లో దళిత హక్కుల సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం రావణుడే- మహనీయుడు అంశంపై సభను నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుబ్బరాజు మాట్లాడుతూ రామాయణంలో అభివృద్ధికర అంశాలు ఏమీ లేవని తెలిపారు. మను వాద భావజాలం మనుషల మధ్య అసమానతలకు ,హింసకు కారణమైందన్నారు. మంత్రాలు ,తంత్రాలు పేరుతో ప్రజల మెదడులను కలుషితం చేస్తున్నారని వాటిలో వాస్తవం లేదని చెప్పుకొచ్చారు. రామాయణం వర్ణాశ్రమ ధర్మాన్ని, పితృస్వామ్యాన్ని కాపాడటానికి రాయబడ్డ గ్రంథమని చెప్పారు. ఏయూ ప్రొఫెసర్ పి.డి. సత్యపాల్ మాట్లాడుతూ హిందూ ధర్మం పేరుతో ఆధ్యాత్మిక ఫాసిజం కొనసాగుతుందని దుయ్య బట్టారు. దీన్నికాపాడే లక్ష్యంతోనే బిజెపి ,సంఘపరివార్ సంస్థలు పనిచేస్తున్నాయని చెప్పుకొచ్చారు. నయా పెట్టుబడిదారీ విధానం ,బ్రాహ్మణ నిజం రెండు మంచి సంబంధాలు కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. అందుకే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ క్యాపిటల్, బ్రాహ్మణిజం ప్రజలకు జంట శత్రువులని పేర్కొన్నారని తెలిపారు. దళిత హక్కుల సమాఖ్య అధ్యక్షుడు కొత్తపల్లి వెంకటరమణ మాట్లాడుతూ రావణుడను ,రాముడు హతమార్చడంలో ఎలాంటి న్యాయము లేదని ఇదొక దుర్మార్గ చర్యని పేర్కొన్నారు. సీతను రావణుడు తీసుకెళ్లడంలో ఉద్దేశం వేరైనా రామాయణం తప్పుడు సూత్రీకరణ చేసి రావణుడను రాక్షసుడిగా చూపించిందని చెప్పారు. దసరా రోజు రావణ దహన ప్రక్రియ దారుణమని దాన్ని నిషేధించాలని అన్నారు. బహుజనులను రాక్షసి సంతతిగా, దారుణంగా చూపించే సంస్కృతి కొనసాగుతుందని పేర్కొన్నారు. రావణ దహనం అంటే ద్రావిడులు, శూద్రులు, బహుజనులపై దాడిగా భావించాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాటూరి శ్రీనివాస్, సబ్బవరం జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ కొరివి సుందర రావు, గౌతమి, దళిత విముక్తి రాష్ట్ర కన్వీనర్ సుర్ల వెంకటరమణ, అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్షుడు బొడ్డు కళ్యాణ్ రావు, కె.రవి, యస్. అర్.వేమన,నూకరాజు తదితరులు ప్రసంగించారు

## మధుసూదన్ నగర్‌లో ఘనంగా శరన్నవ రాత్రి మహోత్సవాలు ప్రారంభం



**విశాఖపట్నం అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:**విశాఖ ఉత్తర నియోజక వర్గం పరిధి 47వార్డు మధుసూదన నగర్ లో వేంచేసి వున్న శ్రీ లక్ష్మీ గణపతి శ్రీ కనక దుర్గ అమ్మవారి ఆలయంలో శరన్నవ రాత్రి మహోత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకం, కుంకు మమార్చాన నిర్వహించారు. బేతా త్రినాథ్, తులసి దంపతులు అమ్మవారి కలశ ప్రతిష్టపన చేశారు. ఆలయం అర్చకులు శ్రీనివాస్ శర్మ పూజది కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మధుసూదన నగర్ గ్రామ అధ్యక్షులు కలిమిరెడ్డి అప్పారావు, ఆలయం చైర్మన్ శీరం శెట్టి శంకర్, ఆలయం కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు...

## నృత్య శిక్షణ సంస్థ శిక్షకులు



**విశాఖపట్నం అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:**శాఖపట్నం నగరం కే జి ఎచ్ లోని ఇసుక కొండ గా పిలువబడే బాబాజీ కొండపై వేంచేసి ఉన్న ప్రముఖ వైష్ణవ పుణ్య క్షేత్రం శ్రీ రమా సహిత శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవాలయం లో దేవదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు ధర్మ ప్రచార వారోత్సవాలు లో భాగముగా. అనగా 15వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల మధ్యాహ్నం వరకు జరిగిన కూచిపూడి నృత్య ప్రదర్శన అందరిని కు చెందిన శ్రీ వేద గాయత్రి నృత్య శిక్షణ సంస్థ శిక్షకులు శ్రీమతి ధరణి, శ్రీమతి హిమబిందు సోదరీ మణులు ఆధ్వర్యంలో 30 మంది చిన్నారులు నృత్యాబినివేశం లో పలు నృత్య రీతులు విశేషంగా ఆకట్టుకొన్నాయి అని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి బుద్ద మహాలక్ష్మి నగేష్ తెలుపుతూ ఈ విషయమై మాటాడుతూ ..వైజాగ్ దక్షిణ గౌరవ శాసనసభ్యులు శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ గారు ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేస్తున్నామని కూడా తెలిపారు.ఈ కార్యక్రమం లో దేవస్థానం ప్రధాన అర్చకులు ఫణిహారం నరసింహమూర్తి సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.. కార్యక్రమం అనంతరం అన్న ప్రసాద అనంతరం వితరణ చేసారు.. ఈ నెల 28 నఆశ్వయుజ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ తెలిపారు..

## బాస్కెట్ బాల్ పోటీలను ప్రారంభించిన నగర మేయర్



**విశాఖపట్నం అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** భారత దేశం క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె ఆరిలోవలోని తోట గరువు పాఠశాలలో విద్యా భారతి అఖిల భారతీయ శిక్ష సంస్థాన్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ భారతదేశంలో క్రీడలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి క్రీడలను ప్రోచహిస్తున్నారని తెలిపారు. భారతీయ విద్యా కేంద్రం, జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీ వరకు నిర్వహించే 34వ నేషనల్ బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ ప్రారంభోత్సవానికి హాజరు కావడం ఎంతో సంతోషమని నగర మేయర్ తెలిపారు. అండర్ 17, 14 బాలురు, బాలికల విభాగానికి చెందిన క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడను ఎంచుకొని అందులో రాణించాలని తద్వారా దేశానికి, తల్లిదండ్రులకు ఎంతో మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారుఈ కార్యక్రమంలో భారతీయ విద్యా కేంద్రం, జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడల కోచ్ లు, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు..!

**విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ కార్యవర్గానికి మంత్రి అమర్ హామీ**



**విశాఖపట్నం అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:**త్వరలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడించారు. విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ కార్యవర్గ సభ్యులు ఆదివారం ఉదయం మంత్రి అమర్ ను ఆయన నివాసంలో కలిశారు. సొసైటీ గౌరవ అధ్యక్షులు కే.జి.రాఘవేందర్ రెడ్డి, జి.జనార్ధన్ రావు, అధ్యక్షులు బి .రవికాంత్ బృందం మంత్రి అమర్నాథ్ ను కలిసిజర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. తమ సొసైటీ ద్వారా రిజిస్టర్ అయిన అక్రిడేటెడ్ జర్నలిస్టుల వివరాలను ఆయనకు అందజేశారు. ఈ ఏడాది అక్రిడేషన్ ఉన్న 472 మంది జర్నలిస్టుల వివరాలు, 2006 నుంచి 2022 వరకు వివిధ సంవత్సరాల్లో అక్రిడేషన్ కలిగిన 338 మంది జర్నలిస్టుల వివరాలు ఆయనకు అందజేశారు. సుమారు 18 ఏళ్లుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరారు. గత ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి చాలా సానుకూలంగా స్పందించారు. అతి త్వరలోనే జర్నలిస్టులు కచ్చితంగా శుభవార్త వింటారని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే విషయంలో దృఢ నిశ్చయంతో ఉన్నారని చెప్పారు. విశాఖలో ఉన్న ఎనిమిది వందల మంది అక్రిడేటెడ్ జర్నలిస్టులకు న్యాయం చేసేందుకు సానుకూలంగా స్పందించారు. ఈ విషయాన్ని సీఎం జగన్ దృష్టికి తీసుకు వెళతానని చెప్పారు.మంత్రిని కలిసిన వారిలో విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఉపాధ్యక్షుడు కొయిలాడ పరుశురాం, సహాయ కార్యదర్శి ఎం.చిట్టిబాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి బొప్పన రమేష్, కార్యవర్గ సభ్యుడు బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.